# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 18, డిసెంబర్ 2023 16 పేజీలు


## అకాల వర్షాలతో అన్నదాతలకు కష్టాలు



2లో...

- వందల ఎకరాల్లో మిర్చి తోట నష్టం
- కన్నీటి పర్యాంతమవుతున్న రైతులు
- పాడైన మిర్చి పంటను తొలగిస్తున్న వైనం
- అన్నదాతలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి...!



- రద్దీగా ఉన్న బస్సులు, బస్టాండు ప్రాంగణం
- ప్రతి చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలం
- ప్రత్యేక బస్సులను కేటాయించాలి
- అదనపు సిబ్బంది నియామకం చేపట్టాలి

## మహాలక్ష్మి పథకం తెచ్చిన....

# ఇక్కట్లు...

వివరాలు 9 లో..

ప్రభాతవార్త- బాలసముద్రం:

మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయడానికి అధికారులు ఇక్కట్లు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో ఒకటైన స్త్రీలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకానికి ఆర్టీసి ఉన్నత అధికారులు అమలు చేయడంలో అనేక ఇబ్బందులను పడు తున్నారు. ఈ ఉచిత ప్రయాణాన్ని సౌకర్యాన్ని మహిళలు అధిక సంఖ్యలో ఉపయోగించుకోవడం జరగడంతో ఆర్టీసి ఉన్నత అధికారులు కత్తి మీద సాముల ఉంది. స్థానిక వరంగల్ ఆర్టీసి డిప్యూటి రీజినల్ మేనేజర్ శ్రీకేశరాజు బానుకిరణ్‌ని మహాలక్ష్మి పథకం అమలుకై ప్రభాతవార్త అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ హన్మకొండ నుండి హైదరాబాద్‌కి ప్రతి రోజు 47 ట్రిప్పుల ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉండగా అధిక సంఖ్యలో మహిళలు బస్టాండ్‌కి రావడంతో మరొక 15 ట్రిప్పు

## ఎమ్మెల్యే నైనా, మంత్రి నైనా నేను....

# మీ ఆడబిడ్డనే

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క



- ములుగు నుంచే రాష్ట్రానికి సేవలందిస్తా
- నిత్యం ములుగు ప్రజల మధ్యనే ఉంటా
- ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెర వేరుస్తుంది
- సోనియమ్మ, రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పనిచేస్తా
- ములుగు ప్రజలకు సేవకురాలినవుతా....

16 పేజీలో...

ములుగు, ప్రభాతవార్త : ఎమ్మెల్యే నైనా, మంత్రి నైనా నేను మీ ఆడ బిడ్డనే అని, నిత్యం ములుగు ప్రజల మధ్య ఉండి ప్రజలకు సేవకురాలినవుతానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆమె మొదటి సారిగా ములుగు కు వచ్చింది. మహ్మద్ గౌస్ పల్లె నుండి గట్టమ్మ వద్దకు ర్యాలీగా వచ్చి గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి ములుగు జిల్లా కేంద్రానికి భారీ కాన్వాయ్ నడుమ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి వచ్చి గాంధీ చౌక్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే నైనా, మంత్రి నైనా ములుగు నియోజకవర్గానికి అడ బిడ్డగా అందరి యొక్క ఆత్మీయ కుటుంబ సభ్యురాలుగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ అని ఆమె పేర్కొన్నారు. తల్లి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ పదేళ్ల తరువాత ఇందిరమ్మ రాజ్యం కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి ప్రజలకు కాంగ్రెస్

2 లో..

## వైభవంగా మహాజాతర నిర్వహణకు

# కసరత్తు

- ఇంకా నెలనే ఉంది... పనుల మాటేంటి ?
- ఆలస్యం చేస్తే బాధ్యులు మీరే వహించాలి
- శాఖల వారీగా సిద్ధమై పనులు చేపడితే నమ్మకం కలుగుతుంది
- పనులు ప్రారంభిస్తే నిధులు అవే వస్తాయి
- గతంలో వలె నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది ఉండదు
- ములుగు నుండి ఇద్దరు కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవో పరిశీలన
- రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖల మంత్రి సీతక్క



మేడారం, ప్రభాతవార్త :

మహాజాతర ఇంకా నెలనే ఉంది .. పనులుఇంకా ప్రారంభించకపోతే ఏమిటని ఆయా శాఖల అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రోజులు దగ్గర పడుతున్నాయి. ఇంకా పనుల వైపు చూడకపోతే ఎలా ఉంటుంది. నిధులు అవే వస్తాయి. నిధులను తేవడం నా బాధ్యత ఉంటుంది. టెండర్‌లు పిలిచి పనులు ప్రారంభించమని తెలియదా మీకు అని అన్నారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో ఉన్నారు కదా .. ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. ప్రతి డిపార్టుమెంట్‌లో సీనియర్ అధికారులు ప్రతి సారీ జాతరలో పనులు చేస్తున్నారు. ఇంకా మీకు చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా .. ఇకనైనా టెండర్‌లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గతంలో వలెనే పనులు ఆలస్యం చేస్తే బాగుండదు. జిల్లా ఉన్నతాధికారులు గమనించాల్సి ఉంది. మంత్రులు, ఎంపీ, కలెక్టర్‌లు పనులపై సమీక్షలు నిర్వహిస్తుంటారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో....

# ముగ్గురు మృతి

- శబరిమల వెళ్ళి వస్తుండగా ఘటన
- ముగ్గురూ కమలాపురం గ్రామస్తులే
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- కమలాపురంలో విషాదచాయలు
- దర్శనం అనంతరం అనంత లోకాలకు

వివరాలు 2 లో..





మంగపేట ప్రభాతవార్త

41రోజులు అయ్యప్ప మాలధరించి మొక్కులు చెల్లించుకుని శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరుమల వచ్చి మాల తీయడానికి తిరుగు ప్రయాణంలో తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్ గ్రామంలో మద్రాస్ హైవేపై వేగంగా వచ్చి అదుపు తప్పి ప్రక్కనే ఉన్న డివైడర్‌ను బలంగా ఢీ కొట్టడంతో కారులో ఉన్న 5గురు కమలాపురం గ్రామానికి చెందిన వారే ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాల పాలయ్యారు. వారిని స్థానిక వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నట్లు

# అకాల వర్షాలతో అన్నదాతలకు కష్టాలు

**మొదటి పేజి తరువాయి :**

నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఇటీవల కురిసన అకాల వర్షాలతో ఓ పక్క వరి, మరో పక్క పత్తి, మిర్చి పంటలు పాడైన సంఘటన విధితమే ఈ నేపథ్యంలో ఇప్పు డిప్పుడే కాతకు వచ్చే మిర్చి తోటలు సైతం పూర్తిగా దెబ్బతినడంతో అందరికి అన్నంపెట్టే అన్నదాతలు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని వందల ఎకరాల్లో మిర్చితోట కొన్నిచోట్ల కాయ, పింద పువ్వురాలడం, మరికొన్ని చోట్ల ఇప్పుడే పూత దశలో ఉన్న మిర్చితోటలు పూర్తిగా మాడిపోయి పలువురిని కంటతడిపెట్టించింది. ఈ నేపథ్యంలో రైతులు చేసేదేమి లేక పాడైన మిర్చితోటను ఇన్నాళ్లు చంటిబిడ్డల వలే పెంచుకున్న పంట అకాల వర్షార్పణం కావడంతో ఏమిచేయలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని అన్నదాతలు వాపోయారు. ప్రకృతి అన్నదాతలపై కన్నెర్ర చేసి పంటనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న



రైతన్నకు వ్యదనే మిగిల్చాయని పలు వురు రైతులు పేర్కొన్నారు. లక్షల రూపా యల పంట పెట్టు బడితో అన్నదాతలు అప్పుచేసి పంట చేతికి వస్తే ఆ పంట విక్రయించి అప్పులు తీర్చడంతో పాటు తమ కుటుంబ పోషణకు ఉపయోగ పడు తుంది అనుకుంటే ప్రకృతి తమపై పగ పట్టి అప్పుల పాలు చేసిందని రైతన్నలు దిగా లుగా పేర్కొన్నారు. నందిగామ, రంగాపూర్, ధర్మరా వుపల్లి, రేలకుంట, ముచ్చింపుల గ్రామ శివారు ల్లోని రక రకాల మిర్చితోటలను రైతన్నలు సాగు చేశారు. ఇటీవల అకాల వర్షాలు



కురియడంతో ఆ పంటపై పెట్టుకున్న అన్నదాతల ఆశలు అడియాశలు అయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులచే పాడైన పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి



వెంటనే అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు పేర్కొన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని వ్యవసాయ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండి ఆర్థిక చేయూతను అందించాలని రైతన్నలు డిమాండ్ చేశారు.

# గట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న మంత్రి సీతక్క

## సాంప్రదాయ పూజలు చేసిన గిరిజన పూజారులు

## గట్టమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న డా. సీతక్క

ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా డా. దనసరి అనసూయ సీతక్క పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారిగా ములుగుకు వచ్చినందున ప్రేమ్‌నగర్ గ్రామ సమీపంలో గట్టమ్మ దేవాలయంలోని గట్టమ్మ తల్లిని ఆదివారం దర్శించుకున్నారు. అశేష అభిమానులు గట్టమ్మ దేవాలయం వద్దకు చేరుకొని స్వాగతం పలుకగా, సీతక్క గట్టమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకుంది. గట్టమ్మ దేవాలయం వద్ద ఉన్న గిరిజన పూజారులు ఆమెకు గిరిజన సాంప్రదాయ బద్ధంగా పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆమె వెంట కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మార్కెట్ కమిటీ ములుగు మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా మహాజాతర నిర్వహణకు కసరత్తు

**మొదటి పేజి తరువాయి :**

శ్రద్ధ పెట్టి చేస్తే బాగానే ఉంటుంది అని మంత్రి సీతక్క అన్నారు. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన జరిగిన జాతరపై సమీక్షా సమావేశం హడావుడిగా జరిగింది.

**-జాతర వైభవంగా జరగాలని దశ దిశా నిర్దేశం**



ఈ సారి వచ్చే ఏడాది నిర్వహించే మహాజాతర అంగరంగవైభవంగా జరగాలని మంత్రి సీతక్క అన్నారు. శిశుసంక్షేమ శాఖ పంచాయతీరాజ్‌శాఖల బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా మేడారాన్ని సందర్శించారు. ఆయా శాఖలతో మాట్లాడుతూ .. ఫిబ్రవరిలో జరిగే మహాజాతర అత్యంత వైభవంగా నాలుగు రోజుల పాటు నిర్వహించాలని, పనులు కూడా అదేవిధంగా ఉండాలన్నారు. పనులపై ఎక్కడ రాజీ పడేదే లేదన్నారు. అధికారుల్లో కొత్తవారు లేనందున సీనియర్ అధికారులే అయినందున పనులు పటిష్టంగా చేయాలన్నారు. ముఖ్యంగా ఏడు శాఖల అధికారులు పనులు ప్రారంభిస్తే భక్తుల రద్దీ పెరుగుతున్నందున సౌకర్యంగా ఉంటుందన్నారు. పనులు ఆలస్యం చేసి భక్తుల హడావుడి పెరుగుతున్నందున పనులు ఆటంకం అవుతాయని అన్నారు. జాతర పనుల అభివృద్ధికి నిధులు కేటాయించామని, నిధుల మంజూరుకు దశ దిశా నిర్ధేశ్యం ఉన్నట్లుగా తెలిపారు. పనులు ప్రారంభించినట్లు అయితే నిధులు వస్తాయని, ఎవ్వరూ అధైర్యపడవద్దని సూచించారు. పనులను గతంలో వలె ఆలస్యం చేయకుండా చేపట్టాలన్నారు. శాఖల వారీగా సిద్ధమై చేస్తేనే నమ్మకం కలుగుతుందని అన్నారు.

**-జిల్లా ప్రగతి సీతక్కదే బాధ్యత .. మహబూబాబాద్ ఎంపీ కవిత**



మహబూబాబాద్, ములుగు జిల్లాల ప్రగతి శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్కదేనని ఎంపీ కవిత అన్నారు. ఆదివారం మేడారాన్ని సందర్శించి సీతక్కతో పాటు ఆయా శాఖల అధికారులతో జాతరపై నిర్వహించిన సమీక్షకు హాజరయ్యారు. మంత్రి సీతక్కకు శాలువాతో సన్మానించారు. అనంతరం కవిత మాట్లాడుతూ .. జిల్లాకు మంత్రి అయినందున అభివృద్ధి చేసే బాధ్యత మీదేనన్నారు. గతంలో ఏదో జరిగిందని, అందుకే జిల్లాలు వెనుకబడి పోయాయన్నారు. సీతక్క చురుకైన ఎమ్మెల్యే అయినందున ప్రభుత్వం మంత్రి పదవి బాధ్యతలు చేపట్టాలని, ఇక అభివృద్ధి పనులు చేయడం తన వంతు బాధ్యతగా మిగిలిందన్నారు. రెండు జిల్లాలను మంత్రిగా చేయడం జిల్లా ప్రజలకు ఎంతో హర్షాదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ గౌస్ఆలం, డీఎస్పీ రవీందర్, ఓఎస్డీ అశోక్‌కుమార్, డీపీవో వెంకన్న, డీపీఆర్‌వో రఫీక్‌హుస్సేన్, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సర్పంచ్ చిడెం బాబురావు, ఎంపీపీ గొంది వాణిశ్రీ, పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై ఓంకార్‌యాదవ్, తహసిల్దార్ తోట రవీందర్, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌కుమార్, పీఆర్‌డీఈ రవీందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఆర్ అండ్ బీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పారిశుద్ధ్యం అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**మొదటి పేజి తరువాయి :**



తెలిసింది. కమలాపురం నుండి ఈనెల 14వ తేదిన శబరిమలకు కారులో కమలాపురం గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు వెళ్ళారు. శనివారం రాత్రి శబరిలో దర్శనం చేసుకుని ఆదివారం మధ్యాహ్నాం భోజనం చేసిన అనంతరం అక్కడ నుండి తిరుమలకు వస్తున్న క్రమంలో తమిళనాడులోని దిండిగల్ వద్ద కారు అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న కల్వర్టును వేగంగా ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందారు. మృత దేహాలు రోడ్డుపై చెల్లా చెదరుగా పడ్డాయి సంఘ టనా స్థలంలో మృతి చెందిన వారి వివరాలు తలారి సుబ్బయ్య నాయుడు (47), నర్రా సాంబ శివరావు(49), నిమ్మల వెంకట రాజు(59) వీరు అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరు కూనూరు అజయ్‌కి చెయ్యి విరిగింది, జరుపుల రాముకి రెండు కాళ్ళు, ఒక చేయి విరిగింది. మృతులు సుబ్బయ్య నాయుడుకి బార్య పార్వతి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నర్రా సాంభశివ రావుకి భార్యా శివ, ఇద్దరు కుమారులు, వెంకటరాజుకి భార్యా కాంత్యాయినీ ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. ఆదివారం మధాహ్నాం రోడ్డు ప్రమాధం జరగడంతో ఈవిష యం గ్రామంలో తెలియ డంతో విషాద చాయలు అల ముకున్నాయి. మృత దేహా లను అక్కడ ప్రభుత్వ వైద్యశాలో ఉంచారు. నేడు పోస్టు మార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ఈవిష మం గ్రామంలో తెలవ డంతో మృతులు గ్రామస్తులకు సుపరిచితులు కావడంతో అందరూ వారి కుటుంబ సభ్యులను వచ్చి పరామర్శిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నాం వరకు మృత దేహాలు కమలాపురం రానున్నాయి.





# హసన్ పర్తిలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

## -ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం

## -ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం

## -కబ్జా భూములపై ప్రత్యేక దృష్టి

హసన్ పర్తి ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో పెర్దన్నపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.ఆర్.నాగరాజు ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంతో పాటు సీతంపేట, పెంబర్తి, సీతానగరం, నాగారం గ్రామాలలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మొదటగా హసన్ పర్తిలోని ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, వెంకటేశ్వరునికి మొక్కలు చెల్లించుకున్నాడు. కిడ్స్ కళాశాల క్రాస్ వద్ద ఎమ్మెల్యే నాగరాజుకు ఎర్రగట్టుగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి, తిరుపతి ఒకటో డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వరుని ఆశీస్సులతో రానున్న రోజుల్లో హసం పర్తి మండలాన్ని అన్ని విధులుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం హసన్ పర్తి బస్టాండ్ వద్ద అంబేద్కర్



విగ్రహానికి పూలమాల వేసి సుమారు 100 కిలోల పూలతో అంబేద్కర్ విగ్రహానికి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు నన్నెం శెట్టిస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ బల్సుకురి శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్, అరెల్లి వెంకటస్వామి, గొర్రె కిరణ్, గొర్రె రమేష్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ తదితరులు ఎమ్మెల్యే నాగరాజును పూలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హసన్‌పర్తి ప్రజలు నిజమైన ప్రజాస్వామీక వాదులుగా ఎన్నికల్లో ప్రవర్తించి ఓటు విలువను తెలిపారని కితాబ్ ఇచ్చాడు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం సీతంపేట, గంటరుపల్లి, పెంబర్తి, సీతానగరం, నాగారం గ్రామాలలో విజయాత్ర చేపట్టి తనను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, హనంకొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు వివాహ మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మండల ప్రజలతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే నాగరాజును పుష్పగుచ్చాలతో శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా, తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పుకునే విధంగా తమ తీర్పును ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమస్య పరిష్కారానికి అయిన తమ వద్దకు స్వేచ్ఛగా రావచ్చని, తాను కూడా సీఎం రేవంత్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ అనునత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నాడు. ఈ సన్మాన కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోరాడే సంఘాన్ని గెలిపించాలి



**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈనెల 27న జరిగే సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో నిరంతరం కార్మికుల సమస్యలపై సమర శీల పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు అనుబంధ సంఘం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు కోరారు. సిఐటియు జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల, సౌకర్యాల రక్షణ కోసం సిఐటియు నిరంతరం పోరాడు తుందని అన ఆనరు. సింగరేణిలో పని ప్రదేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం ఏ విధమైన కృషి చేయకుండా అవినీతి, అక్రమాలతో పైరవీలు చేసుకొని, యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఊడిగం చేశాయని, ఈ సారి జరిగే ఎన్నికల్లో సిఐటియు గెలిస్తే సింగరేణి కార్మికులు గెలిచినట్లుగా యాజమాన్యం, ప్రభుత్వం ఓడినట్లుగా భావించాలని, అందుకే నీతిగా, నిజాయితీగా నిరంతరం కార్మిక వర్గ పక్షపాతిగా పోరాడుతున్న సిఐటియు సంఘం ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, బిక్షపతి, జి.జ్యోతి, తాండ్ర అంజయ్య, ఎన్.శంకర్, వి.నాగమణి, జి.లక్ష్మారెడ్డి, ఎన్.నర్సయ్య, ఎస్.వెంకటస్వామి, ఉపేందర్, భూమయ్య, టి.మల్లేష్, రాజమల్లు, సులోచన, రజిత, రాజేశ్వర్, మహేందర్ తదితరులున్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయిస్తామని హామి ఇస్తున్నానన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రుద్ర మాణిక్యం, ట్రేటా అధ్యక్ష, కార్యదర్శులు మేడి కిషన్, గంద్ర కాంతారావు, ఆంజనేయులు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్స్ యూనియన్ సభ్యుల నిరసన

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ పథకం ప్రవేశపెట్టడంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ తా ం్డియాల ఎక్స్ రోడ్ వద్ద మండలంలోని తాండ్రియాల, గంబీర్‌పూర్, రాజలింగంపేట్, మోత్కురావుపేట్, గోవిందారాం గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు, యూనియన్ సభ్యులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తమ జీవనోపాధిని కోల్పోతున్నామన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై చొరువ చూపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 60మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం

కోరుట్ల, ప్రభాతవార్త





క్రీడలతో క్రీడాకరులకు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ అలవడుతాయని మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి అన్నారు. పట్టణంలో కేరళ హైస్కూల్ ఆద్వర్యంలో నిర్వహించిన అండర్ 16, 18, 20సంవత్సరాల బాల, బాలికల చాంఫియన్ షిప్‌ను డీఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంఎ.బారీ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకుడు ముత్యంరెడ్డిలు మాట్లాడుతూ ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారన్నారు. అనంతరం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎస్సై కిరణ్‌కుమార్ సర్టిపికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అంజయ్య, కోశాధికారి కొమురయ్య, శారీరక ఉపన్యాసకులు గంగాధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవి, రాజు, శంకర్, వేణు, ఎఫ్‌టీడీ ఆర్గనైజర్స్ కోట ప్రవీణ్, సూర్య, రాబానీ, వంశీ, రవీందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 20వేల లీటర్ల నీటి తొట్టి నిర్మాణానికి భూమిపూజ



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం, ఆలయ నిర్వాహణకు నీటి సౌకర్యానికి కావాల్సిన 20వేల లీటర్ల నీటి తొట్టి నిర్మాణానికి ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఆలయ అడ్‌హక్ కమిటీ పర్యవేక్షణ, కమిటీ సభ్యుల సమక్షంలో భూమిపూజ చేపట్టిన వారు మాట్లాడుతూ ఆలయంలో నీటికి కొంత ఇబ్బంది ఉన్నందున నీటి అవసరాలను తీర్చేందుకు సుమారు 20వేల లీటర్ల వరకు నీటి తొట్టి ఏర్పాటు చేసి అవసరాలు తీర్చానున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం గంగాధర్, గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ. 10వేలు చెల్లించాలి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 10వేల వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌కు మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం వేతనం చెల్లించాలని, గతంలో పరిపాలించిన కేంద్ర, రాష్ట్ర బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలతో ఎన్నోసార్లు ఈ కార్మికుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీల బిల్లులు రూ. 25పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూన్నమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగోటి హన్మంతు కొంక భాగ్య, పద్మ, లక్ష్మీరాజం, అంకుష్, జగన్, రాజు, గంగు, నర్సు, గంగు, లత, రాధ, రాజం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మహా అయ్యప్ప జాతరకు రావాలని ఎంపీ అరవింద్‌కు ఆహ్వానం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్ప, జ్ఞానసరస్వతీ మాతాలయంలో డిసెంబర్ 27న జరుగబోయే మహా అయ్యప్ప జాతరకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ పక్షాన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాణ, గురుస్వాములు రాంబోల్ సత్యపాల్, బట్టు హరికృష్ణ, రాచమడుగు శ్రీనివాస్, తులసి కృష్ణ, గిన్నెల శ్రీకాంత్, నిమ్మల నవీన్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



# ఆ నలుగురు ఎంపిటీసీలు ఆమె వర్గమే..!

-రేపే అవిశ్వాస తీర్మాణంపై సమావేశం

-నెగ్గేందుకు ఎంపిటీసీలు, వీగిపోయేందుకు ఎంపిపి విశ్వప్రయత్నాలు



**రేగొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

క్యాంపులో ఉన్న ఆ నలుగురు ఎంపిటీసీలు ఎంపిపి పున్నం లక్ష్మీ వర్గమేనని పలువురు చర్చించుకుంటున్నారు. ఆ నలుగురు ఎంపిటీసీలు ఎంపిపి పున్నం లక్ష్మికి ఓటు వేస్తే అవిశ్వాసం వీగిపోతుందని అంతా ప్రచారం జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి గండ్ర వెంకటరమణా రెడ్డి మీద పలు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు నవంబర్ 20న ఎంపిపి పున్నం లక్ష్మీ-రవిపై బిఆర్ఎస్ ఎంపిటీసీలు అవిశ్వాస తీర్మాణం పెట్టిన సంగతి తెలిసిందే. కాగా ఈనెల 18న నేడు అవిశ్వాస తీర్మాణంపై ఆర్డీఓ రమాదేవి రేగొండ మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంపిటీసీలందరికీ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే నాలుగు రోజుల క్రితమే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు 11మంది ఎంపిటీసీలు క్యాంపుకు తరలి వెళ్లారు. క్యాంపుకు వెళ్లిన 11మంది ఎంపిటీసీలలో నలుగురు ఎంపిటీసీలు ఎంపిపికీ అత్యంత సన్నిహితులు కావడంతో తనకే ఓటు వేస్తారని ఎంపిటీసీలు పెట్టిన అవిశ్వాసం వీగిపోతుందని ఎంపిపి భావిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా మండలంలో ఉన్న 17మంది ఎంపిటీసీలలో ఇప్పటికే ఎంపిపి మరో ముగ్గురు ఎంపిటీసీలు కాంగ్రెస్‌లో ఉండగా, కనిపర్తి ఎంపిటీసీ అమెరికాలో ఉన్నారు. 11మంది బిఆర్ఎస్ ఎంపిటీసీలు క్యాంపు తరలివెళ్లగా గూడేపల్లి ఎంపిటీసీ రవీందర్ రావు క్యాంపుకు వెళ్లకుండా స్తబ్దుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే క్యాంపుకు వెళ్లిన కొంతమంది ఎంపిటీసీలతో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడినట్లు సమాచారం, బిఆర్ఎస్ క్యాంపులో ఉన్న 11మంది ఎంపిటీసీలలో నలుగురు ఎంపిటీసీలు ఎంపిపి పున్నం లక్ష్మీ-రవికి ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు తెలిసింది. క్యాంపులో ఉన్న 11మంది ఎంపిటీసీలలో సగానికి ఎక్కువ మందికి అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు ఇష్టం లేనట్లు సమాచారం. మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి బలవంతంతోనే క్యాంపుకు తరలి వెళ్లినట్లు సమాచారం. 17మంది ఎంపిటీసీలలో 9మంది ఎంపిటీసీలు ఓటు వేస్తే అవిశ్వాసం నెగ్గుతుంది. కానీ క్యాంపులో ఉన్న 11మంది ఎంపిటీసీలలో నలుగురు ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి దంపతులకే ఓటు వేస్తామని మాట ఇచ్చినట్లు సమాచారం, సోమవారం నిర్వహించే అవిశ్వాస తీర్మాణ సమావేశానికి వచ్చిన తర్వాత ఎవరు ఎవరికీ ఓటు వేస్తర్రో, అవిశ్వాసం నెగ్గుతుందో వీగుతుందో వేచి చూడాల్సిందేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కబ్జా కోరల్లో సాకికుంట చెరువు..!

-ఇరిగేషన్ అధికారుల జాడెక్కడ.. -పట్టపగలే జేసీబితో చెట్లను తొలగించిన వైనం -అధికారు తీరుతెన్నుపై జనం జుగుప్స -చెరువులోకి సైతం పోతున్న కబ్జాల పర్వం -చెరువు కబ్జాల వెనుక అధికారుల మౌనం మేమిటో..? -అధికారుల మేలిమి ముసుగులో ప్రజాప్రతినిధుల నీలినీడలేనా..! -అర్థం కానీ తీరుతెన్నులతో సాకికుంట సాగుతున్న వైనం..?



**కాళేశ్వరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం అక్రమార్కులు పడగలను విప్పుతున్నారు. రాత్రి పగలు అని తేడా లేకుండా కబ్జాలకు పాల్పడుతున్నారు. అటవీ భూములను మొదలుకొని రెవెన్యూ వరకు కబ్జాలకు ప్లాపడుతున్నారు. ఇప్పటికీ చెరువులో అక్రమంగా నిర్మాణాలు చేశారు. అధికారులు మౌనంగా ఉండడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. పగలు, ఆర్థ్రి తేడా లేకుండా చెరువులో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. మహదేవపూర్ రెవెన్యూ కార్యాలయ పరిధి దూరంలోనే ఈ అక్రమణలు జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం అడ్డుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అధికారుల మొద్దు నిద్ర కారణంగా కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి పరాదీనమవుతుంది. కాళేశ్వరం మహారాష్ట్ర ప్రధాన రహదారి పక్కనే సర్వే నంబర్ 141లో5 15ఎకరాలు 34గుంటలకు సంబంధించిన భూములకు ధరలు పెరిగాయి. ఇక్కడ ఉన్న ప్రభుత్వ సథలాలపై కబ్జాదారుల కన్నుపడింది, సాకికుంట చెరువును కొందరే ఆక్రమించడం మొదలు పెట్టారు. కొంతకాలంగా చెరువులో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. చెరువు భూమిలో కట్టిన ఇళ్లకు కూడా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేశారు. ఇందుకు కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు సహకరించారు. రెవెన్యూ శాఖ వారు మౌనంగా ఉండడంతో సాకికుంట చెరువును రెండండ్ల వ్యవధిలోనే సగానికి పైగా ఆక్రమించారు. కాళేశ్వరంలో భూకబ్జాలు అధికం కావడంతో గతంలో ఇక్కడ పని చేసి సస్పెన్షన్‌కు గురైన ఓ తాసీల్దార్ పూర్తి సహకారం అందించారనే ఆరోపణ ఉంది. చెరువు భూమికి సైతం ఈయన పట్టాలు ఇచ్చారనే అభియోగం ఉంది. ఈ ఆక్రమణలపై పత్రికల్లో కథనాలు రావడంతో అక్రమార్కులు చెరువులో అక్రమ నిర్మాణాలు చేయకుండా కొంతకాలం మిన్నకుండి పోయారు. ఇటీవల కొన్ని రోజులుగా సాకికుంట చెరువులో అక్రమంగా చెట్లను తొలగించి చదును చేసుకుంటున్నారు. ప్రజలు ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు వెళ్లి తాత్కాలికంగా పనులు మాత్రమే ఆపుతారు. లేదంటే ఏమి తెలియనట్లు ఉండి పోతున్నారు. రెవెన్యూ శాఖ సంబంధిత శాఖల అధికారులు ఇలా పరోక్షంగా సహకారం అందిస్తుండడంతో అక్రమార్కులు బహిరంగంగా నిర్మాణాలు చేస్తున్నారు. ఫలితంగా సాకికుంట చెరువు పూర్తిగా కనుమరుగైపోతుంది. అధికారులు ఇకనైనా స్పందించి చెరువును కాపాడుతూ, ఆక్రమణలను తొలగిస్తే ఇట్టి భూమి భవిష్యత్తులో అవసరాలకు వినియోగించుకోవచ్చని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయండి

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని నైన్‌పాక గ్రామ నాపాక ఆలయంలో ఈనెల 22నుండి 24వరకు జరిగే శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు, ఈమేరకు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కళ్యాణ మహోత్సవ పత్రికను ఆయన ఆవిష్కరించారు. రెండు రోజులపాటు జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రశాంత వాతావరణంలో మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య, ప్రధానార్చకులు పెండ్యాల ప్రభాకరాచార్యులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ, నాయకులు నక్క భాస్కర్, కిషన్, మాజీ జడ్పీ చైర్మన్ కాట్రేవుల సాయిలు, రాజయ్య, కంచర్ల రాములు, ఐలయ్య, శివకుమార్, రాములు, రాజు, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## అర..కొరా..వేతనాల్లో కోత

-పారిశుద్ధ్య కార్మికుల వేతనాల్లో కోత విధిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

-దిక్కుతోచని స్థితిలో బయటపడ్డ కార్మికులు



**చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై అధజారులు, ప్రజాప్రతినిధులు పెత్తందారులుగా వ్యవహరిస్తున్న తీరు మండలంలో ఉత్పన్నం అవుతున్నది. దిక్కుతోచని స్థితిలో పారిశుద్ధ్య కార్మికులు ఆవేదనతో పొట్ట చేత పట్టుకొని బయటపడ్డ తీరు పలువురి హృదయాలను కలిచివేసింది. మండలంలో 25గ్రామ పంచాయతీలు ఉండగా 113మంది పైచిలుకు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తూ ఉంటారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం దు గంటల వరకు గ్రామాలను జల్లెడపడుతూ పారిశుద్ధ్యంగా గ్రామాలను తీర్చిదిద్దుతూ ఉంటారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలం రూ.8,500వేతనం చెల్లించాలని జీఓ జారీ చేసింది. వేతనాలు సరిపోవడంలేదని, అత్యల్ప వేతనంతో కుటుంబాలు గడవక రోడ్డున పడుతున్నామని పారిశుద్ధ్య కార్మికులు నిరసనలకు దిగారు. రూ.9,500లుగా నిర్ణయిస్తూ వేతనాలను పెంచింది. ఇక్కడి వరకు ప్రభుత్వ ఆదేశాలు సక్రమంగానే ఉన్నాయి. అయితే గ్రామ పంచాయతీల వరకు వచ్చేసరికి పారిశుద్ధ్య కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు వారికి అందాల్సిన వేతనాల్లో కోత విధిస్తూ పారిశుద్ధ్య కార్మికుల పొట్టను కొడుతున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలో చిట్యాల మండలకేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు వేతనాల్లో విధిస్తున్న కోతను నిరసిస్తూ నిరసనకు దిగారు. గ్రామ పంచాయతీలోని కారోబర్లుగా వ్యవహరిస్తున్న కార్మికులకు పూర్తిస్థాయి వేతనాలను అందిస్తూ తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వేతనాల్లో కోతలు విధిస్తూ చెల్లిస్తున్నారని ఆరోపించారు. పూర్తిస్థాయి వేతనాలను చెల్లించే వరకు నేటి నుండి విధులను బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ వినతుల ద్వారా నోటీసులు అందజేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు చెల్లించాల్సిన తమకు వేతనాలను పూర్తిస్థాయిలో అందించాలని పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పీటీసీ



**చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ఆమనగంటి సుబద్ర, కలికోట రాజమ్ములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను జడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపిటీసీ పర్లపల్లి ఓదేలు, నాయకులు బొమ్మ శంకర్, నరేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల సుందరీకరణపై రేవూరి ముద్రపడేనా..?

- ఇక్కడ లోతట్టు ప్రాంత సమస్య
- నిధులొచ్చిన చేయని అభివృద్ధి
- జంక్షన్ పనులు జామ్!

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పట్టణాన్ని సుందరీకరిస్తామని నిధులు విడుదలైన అసంపూర్తి పనులు చేశారని జనం గత పాలకులపై ఆరోపణలు చేస్తున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఒక్కటే ఉందని, దామెర చెరువు నాలాలను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని లోతట్టు ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో పరకాల సుందరీకరణపై రేవూరి ముద్రపడేనా అని జనం ఆశిస్తున్నారు. పరకాల పురపాలక సంఘం పరిధిలో నాలుగు కూడలిల వద్ద జంక్షన్‌ల నిర్మాణానికి నిధులు మంజూరైనాయి. దీంతో



పరకాలలోని భూపాలపల్లి రోడ్డు అంబేద్కర్ విగ్రహంతో జంక్షన్ ఏర్పాటు చేశారు. అలాగే మొగుళ్లపల్లి క్రాస్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు, వెల్లంపల్లి జంక్షన్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే పరకాలలోని ప్రధాన కూడలి అయిన బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ పనులు ప్రారంభం కాలేదు. దీని వెనుక గత అధికార పార్టీ నాయకుల కోసం ఆ పార్టీ అధినేత పనులు చేపట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

**నాలాల అక్రమణపై విచారణ చేపట్టాలి!**

ప్రధానంగా పరకాలలో లోతట్టు ప్రాంతమైన శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలలో ఆ సమస్యలను పరిష్కరించాల్సిందని స్థానికులు కోరుతున్నారు. అక్రమణకు గురైన దామెర చెరువు అయిన తూములు నాలాలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆ నాలాల స్థానంలో డ్రైనేజీలను నిర్మించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో పరకాల సుందరీకరణపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముద్రపడేనా అని పరకాల ప్రాంత వాసులు ఆదేశిస్తున్నారు.

## ఉమెన్ అండర్ 19 ఖోఖో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన బొల్లు శివాని

**ప్రభాతవార్త- సుబేదారి:**

హనుమకొండ వడ్డెపల్లిలోని ఎస్సార్ ఉమెన్స్ జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియట్ చదువ ుతున్న బొల్లు శివాని రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై ఈ నెల 12 నుండి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జాతీయస్థాయి అండర్ 19 ఖోఖో



ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచింది. శివాని తనలోని ప్రతిభను గుర్తించి మెలకువలు నేర్పించిన ఫిజికల్ డైరెక్టర్ విజయ్‌కుమార్ పిఈటి సురేష్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాప కులు శివానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మసీదు కమిటీ ఎన్నికల్లో 'స్టార్' గెలుపు

- అధ్యక్షుడిగా 'గౌస్' ప్యానెల్

**పరకాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన మసీద్ కమిటీ ఎన్నికల్లో పట్టణానికి చెందిన గౌసోద్దిన్ ప్యానల్ విజయం సాధించింది. శనివారం పట్టణంలోని జమా మసీదులో జిల్లా వక్ఫ్‌బోర్డు అధికార ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్దతిన ఎన్నికలు నిర్వహించారు. బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించడం గమనార్హం.

పరకాలలో మొత్తం 517 మాత్రమే ఓటు నమోదు చేసుకోవడం గమనార్హం. 442 ఓటర్లు తమ హక్కును వినియోగించుకోగా అందులో ఒక్క ఓటు చెల్లలేదు. ఈ క్రమంలో స్టార్ (నక్షత్రం) గుర్తుకు 2002 ఓట్లు రాగా విజయం సాధించింది. మిగతా ప్రత్యర్థులైన చార్మినార్ గుర్తుకు 164 ఓట్లు విమానం గుర్తుకు 76 ఓట్లు పోలైనాయి. దీంతో స్టార్ గుర్తు నుంచి పోటీ చేసిన గౌసోద్దిన్ ప్యానల్ విజయం సాధించినట్లు ప్రకటించారని ఆ ప్యానల్ సభ్యులు తెలిపారు.



బ్యాలెట్ పద్దతిన నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ప్రతిక ప్రకటన చేయకపోవడంతో చాలా మంది ఓట్లు నమోదు చేసుకోలేకపో యామని చెప్పడం గమనార్హం.కోర్టు ఆదేశాల అనంతరం వీరికి పదవీ బాధ్యతలను వక్ఫ్ బోర్డు సీఈవో అధికార పత్రం అందించనున్నారు.

## పరకాల పురపాలక వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం!?

**బేరమాడుతున్న ముగ్గురు కౌన్సిలర్లు!**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పురపాలక వర్గంలో అసమ్మతి నెలకొంది. ఈ నేపథ్యంలో ముగ్గురు కౌన్సిలర్లు వైస్ చైర్మన్ పదవిని కాంక్షిస్తూ బేరసారాలు కొనసాగిస్తున్నట్లు పక్క సమాచారం. ఇందులో ఆ పదవి కోసం అధికార పార్టీకి చెందిన నేతలు బేరాలు సారాలు కొనసాగిస్తున్నట్లు తెలిసింది. పరకాల పురపాలక సంఘంలో 22 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. అందులో బిఆర్ఎస్‌కు 17వ స్థానాలు ఉండగా బిజెపికి, 4 కాంగ్రెస్ పార్టీకి ఒక్క స్థానం మాత్రమే ఉంది. బిఆర్ఎస్‌కు ఉన్న 17 స్థానాలలో 11 స్థానాలలో ఏకగ్రీవ కౌన్సిలర్లు ఎన్నికై నయా పైసా పనులు చేయలేదనేది ఇక్కడ




ప్రధానాంశం. ఈ క్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే చేతి కింద ఉన్నవ ఐస్ చైర్మన్ రెండవ శ్రేణి ఎమ్మెల్యేగా వ్యవహరించడం అప్పటి అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు జీర్ణించుకోలేకపోతు న్నారు. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానానికి ముగ్గురు కౌన్సిలర్‌లలో ఇద్దరు మహిళా కౌన్సిలర్లు, మరొకరు ఉన్నట్లు సమాచారం. తమకు మద్దతు నిచ్చే కౌన్సిలర్ ఒక్కొక్కరికి రూ.లక్ష ఇస్తానని మహిళా కౌన్సిలర్ ఆఫర్ మరో మహిళా కౌన్సిలర్ గంపగుత్తగా రూ.15లక్షలు ఇస్తానని, మరో కౌన్సిలర్ గంపగుత్తగా రూ.10లక్షలు ఇవ్వడానికి సిద్ధమైనట్లు ఇక్కడ చర్చ జరుగుతోంది.

**గతంలో చైర్మన్‌పై అవిశ్వాసం...!**

పురపాలక సంఘం చైర్మన్ పదవిపై కూడా అధికార పార్టీ కౌన్సిలర్లు అప్పట్లో అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించుకున్నారు. అయితే చైర్మన్ భర్త పుట్టిన రోజు వేడుక పేరుతో కౌన్సిలర్లను పిలిచి మేడారం జాతర ప్రాంతంలో విందు ఇవ్వడం గమనార్హం. దాంతో అప్పుడు అవిశ్వాస తీర్మాణానికి తెరపడింది. తాజాగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వైస్ చైర్మన్ పట్ల తిరుగుబాటు బావుట లేచిందని చర్చించుకోవడం ఇక్కడ ప్రధాన అంశంగా మారింది.

## మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం

**నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మతిస్థిమితం లేని ఓ మహిళపై వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన కడవేండి కేదారి అనే వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడడంతో ఆ బాధితురాలు కేకలు వేసింది. కుటుంబ సభ్యులు బాధితురాలి వద్దకు వెళ్లేసారికి కేదారి పరారయ్యాడు. దీనిపై బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితున్ని పోలీసులు విచారించగా ఈ మహిళపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు నింధితుడు తెలిపినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. ఇలాంటి సంఘటనకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు, మండల ప్రజలు డిమాండ్ చేశారు.




## స్పీకర్‌ను కలిసిన రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు

**ప్రభాతవార్త- సుబేదారి:**

తెలంగాణ రాష్ట్ర స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ నియమితులు కావడంతో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు బొగనాని యాదగిరిగౌడ్ మరా ్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్యాక్రమంలో తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్, ఎంపిపి మార్క సుమలత రజినీకర్‌గౌడ్, అఖిల్‌గౌడ్, బుర్ర శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు



**ప్రభాతవార్త-సుబేదారి:**

హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ జనట్ల ఎంపిక జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ క్రీడాకారులు 24, 25వ తేదిల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి బి.వీరన్న, స్టేట్ బాల్ బ్యాడ్మింటన్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్, అసోసియేషన్ బాధ్యతలు కుమారస్వామి, భద్రయయ, పులేందర్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్



**ప్రభాతవార్త- సుబేదారి:**

కాజిపేట డిజిల్ కాలనీలోని వాసవి కళ్యాణమండపంలోని 3వ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ విజయశ్రీరజాలీ, విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం పోటీలో గెలిచిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్య దర్శి సయ్యద్ రజాలి, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్, అంకూష్, హలీం, షేక్, అజ్గర్, టోర్నమెంట్ అర్గనైజర్ వి.నాగమహేష్, ఎం.సురేం దర్, ఆర్.నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఏర్పాటు

**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డా.మొగుళ్ల భద్రయ్య**
**ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, ప్రధాన కార్యదర్శి వేల్పుల కష్ణ, ఈసీ సభ్యులుగా డా.పోరిక రవీందర్ నాయక్, మొగులి, వేణు రెడ్డి, అరవింద్**



**ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**
జాతీయ మానవ హక్కుల కమిటీ నేషనల్ చైర్మన్ స్వప్న ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గం సమావేశం పట్టణంలోని సర్ రైజర్స్ స్కూల్ సమావేశం మందిరంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.మొగుళ్ల భద్రయ్య, స్టేట్ ఈసీ సభ్యులు తోట రాజయ్య హాజరై జిల్లా కమిటీని ప్రకటించారు. స్టేట్ ఈసీ సభ్యులుగా కుంట ఏడుకొండలు, డా. పోరిక రవీందర్, మొగిలి, వేణుగోపాల్ రెడ్డి, అక్కపల్లి అరవింద్ (సోషల్ మీడియా), ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులుగా పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి, బొచ్చు రాజేందర్, మల్లయ్య, మనోహర్, సంయుక్త కార్యదర్శులుగా కూరాకుల బాలకృష్ణ, డా. ఓంకారం, సుధాకర్, అధికార ప్రతినిధి క్రిస్టియన్ దాసు, ములుగు పట్టణ అధ్య క్షుడు, ప్రధాన కార్యదర్శులుగా కొడిపాక రవి, బల్గూరు జనార్ధన్, ములుగు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బల్గూరి సంజీవయ్య, మొండయ్య యాదవ్, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మిర్యాల ప్రవీణ్, గాజుల ప్రశాంత్, మంగపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా తాళ్ళూరు మధూకర్, కర్రి శ్రీనివాస్, జిల్లా ఈసీ సభ్యులుగా మలికంటి శంకర్, గోవిందరావు పేట మండల అధ్యక్షురాలుగా గోపు స్వరాజ్య లక్ష్మీ, మల్లంపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గట్ల రవి, సంగ శివయ్య, ఉపాధ్యక్షులుగా రఘు, మల్లంపల్లి టౌన్ అధ్యక్షులుగా రామకృష్ణలను నియామకానికని రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా సంస్థ బలోపేతం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిటీ ఏ పార్టీలకు సంఘాలకు అనుబంధం కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఈసీ సభ్యులు తోట రాజయ్య మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం మన సంస్థ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కోస్టల్ కంపెనీ ఎండీ. రమేష్, ఎస్సీ కార్పోరేషన్ సూపరిండెంట్ మడుగూరి నాగేశ్వర్ రావు, సీనియర్ పాత్రికేయులు పడమటింటి నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు విద్యుత్ శాఖలో ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**ఐఎన్‌టియుసి 327 సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్**



**ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖలో ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు ఐఎన్‌టియుసి 327 సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, ములుగు జిల్లా కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గానికి మూడవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సీతక్కకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ దీవెనలతో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఐఎన్‌టయుసి 327 ములుగు జిల్లా పక్షాన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పరిణామాలు తెలుసునని ఆయన అన్నారు. ఐఎన్‌టియుసి 327 యూనియన్ లో ఉంటూ ములుగు జిల్లాలో ఉంటూ పనిచేస్తున్న ఉద్యోగుల సహాయ సహకారాలు లేక సాధారణ బదిలీలతో కార్మికులకు కొంత నష్టం జరిగిందనేది వాస్తవం. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అలాంటి నష్టం జరుగకుండా చూడాలని ఆయన కోరారు. ములుగు జిల్లాలో అన్ని శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయలేదని అన్నారు. దీనితో ములుగు జిల్లాకు భూపాలపల్లి ఎస్ఈ ఇంజినీర్ ఇంచార్జీగా ఉండటంతో 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, రాజుపేట ప్రాంతాల వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని ఉదయ భాస్కర్ తెలిపారు.


# జయగిరిలో అరూరి హాల్ చల్

**-మాజీ అయిన మరువని దందా**
**-రాళ్లు రప్పలు గుట్టలు సైతం వదలరు**
**-బినామీలతో అక్రమదందా**
**-లీజు పూర్తయిన గలీజు దందా**
**-బెదిరింపులతో బెంబేలెత్తుతున్న లీజు ఓనరు**





**హసన్ పర్తి, డిశంబర్ 16, ప్రభాతవార్త:**
పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే తనపంతాను మార్చుకోలేదన్న ఆరోపణలు సర్వత్రా చర్చనీయాంశమైంది. తన అనుచరులతో అరాచకాలకు ప్పాలడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రభుత్వ భూములు, పంచరాయి భూములు, వివాస్పద భూములు, రాళ్ళు రప్పలు, గుట్టలు సైతం వదలకుండా దుగముంగుతూ కోట్లకు పడగలేత్తిన బినామీల పేరుతో తన అక్రమ దందాను కొనసాగిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీజు పూర్తయిన తన గలీజు దందాను వదలకుండా బాధితులను ఇబ్బందులకు చేస్తున్నాడని, అంతే కాకుండా తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాడని పలువురు మాజీ ఎమ్మెల్యే బాధితులు గుండెలు బాధుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన పరుచూరి కృష్ణ మోహన్ గ్లోబల్ గ్రానైట్ పేరుతో జయగిరి గ్రామంలోని సర్వే నెంబర్ 468/1, 469/1లో గల 3.5 హెక్టార్ల విస్తీర్ణం గల గుట్టను 20 సంవత్సరాలగాను 2007లో లీజు తీసుకొని క్వారీ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తనయుడు ఆరూరి విశాల్ ఇదే క్వారీని పరుచూరి కృష్ణమోహన్ వద్ద 2 సంవత్సరాల లీజ్ పేరుతో క్వారీను నిర్వహిస్తున్నాడు. దీంతో వారి ఒప్పదం ప్రకారం సెప్టెంబర్ 2023తో ముగిసింది. అయితే అప్పటివరకు ఉన్న లావాదేవీలు చెల్లింపుల విషయంలో తగాదాలు రావడంతో అసలు లీజు అగ్రిమెంట్ హోల్డర్ పరుచూరి కృష్ణమోహన్ ఒప్పందం ప్రకారం మీరు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించి తిరిగి కొనసాగింపుకై పందెం కుదుర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమారుడు విషయాల్ని అక్కడున్న సూపర్వైజర్‌ను నిలదీశారు. మరో మూడు నెలల పాటు అవకాశం ఇస్తే బకాయిలు డబ్బులతో పాటు ఉన్నది ఉన్నట్టుగా వారిని వదిలి వెళ్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఒప్పందం ప్రకారం మరో మూడు నెలల పాటు క్వారీని కొనసాగించుకొని క్వారీని ఖాళీ చెయ్యి అన్నందుకు ఒప్పందం కుదుర్చుకున్న మాజీ ఎమ్మెల్యే రమేష్ తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితుడి పరిచూరి కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. డిసెంబర్ 8 వరకు బకాయిల చెల్లింపుతో పాటు క్వారీ ఉన్నది ఉన్నట్లుగా అగ్రిమెంట్ ప్రకారం వదిలి వెళ్లకుండా మాజీ ఎమ్మెల్యే వేధింపుల నుండి తనకు రక్షణ కల్పించాలని, వారి అనుచరించి ప్రాణ బిక్ష పెట్టాలని పోలీసులను ఆశ్రయించారు. ఎప్పటికీ తనకు బెదిరింపులు తప్పలేదని ఇప్పటికైనా తనకు న్యాయం చేసి తిరిగి తన క్వారిని స్వాధీనం చేయాలని బాధితులు పోలీసు ఉన్నతాధికారులను వేడుకున్నారు.



# ములుగు వార్త

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**ప్రభాతవార్త ఎల్కొ తుర్తి:**
మండలంలోని సూరారం గ్రామానికి చెందిన సింగనబోయిన కేతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆమె కుమారుడైన సింగనబోయిన ఐలయ్య కుటుంబాన్ని మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు హాజరై కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ప్రభుత్వ పరంగా నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా

**- ప్రభుత విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో నేరెళ్ల ఘటన బాధితులను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిశారు. ఈ మేరకు ఆయన నిన్నటి రోజు అసెంబ్లీలో నేరెళ్ల ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని బాధితులకు వివరించారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ నేరెళ్ల సంఘటన బాధితులకు అండగా ఉండి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న హైదరాబాద్ కలెక్టర్

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనా నంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్ష కులు సిరిగిరి శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

## డిగ్రీ ఫలితాలలో గాయత్రి విద్యార్థిని ప్రతిభ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
శుక్రవారం శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన బిఎస్సి ఎంపిసిఎస్ ఫిఫ్త్ సెమిస్టర్‌లో పూరి చందన ఎస్‌జిపిఎ 9.12 సాధించింది. ఎస్‌జిపిఎ 8.0పైన 82 మంది విద్యార్థులు సాధించారు. కాగా వీరిని కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు అభినందించారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపొంది రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా మంథనికి వచ్చిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుం విజయ రమణా రావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

# మేడారం దేవతల దీవెనలతో చల్లంగా ఉండాలి..!

**-సమ్మక్క సారలమ్మలకు మొక్కులు .. నిలువెత్తు బంగారం సమర్పణ**

**-ఘనస్వాగతం పలికిన పూజారులు, అధికారులు కాంగ్రెస్ నాయకులు**

**-అడుగడుగునా పస్ర నుండి మేడారం వరకు ప్రజల నీరాజనం**

**-మంత్రి సీతక్కకు పలువురి సన్మానం**







**మేడారం, ప్రభాతవార్త :**

కోట్లాది మంది భక్తులకు కోరికలు తీర్చే దేవతల దీవెనలతోనే చల్లంగా ఉండాలని రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మేడారాన్ని సందర్శించారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు శాలువాతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మల దేవతలకు మొక్కులు సమర్పించాల్సి ఉంది. తమ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క మొక్కారు. ఈ క్రమంలోనే దేవతల దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. దేవతలు సమర్పించే మొక్కులు, మొక్కుబడుల కోసం ఆదివారం మేడారాన్ని సందర్శించినట్లు చెప్పారు. మంత్రి తులాభారం తూగారు. నిలువెత్తు బంగారాన్ని దేవతలకు సమర్పించారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు మొక్కులు సమర్పించారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మంత్రికి పసుపు కుంకుమలు, ప్రసాదం సమర్పించి శాలువాతో సన్మానించారు.

**-అడుగడుగునా సీతక్కకు ఘనస్వాగతం**

పస్ర నుండి మేడారం దాక మంత్రి సీతక్కకు ఘనస్వాగతం లభించింది. మహిళలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. మండల పార్టీ ప్రెసిడెంట్ బొల్లు దేవేందర్ ముదిరాజ్, తాడ్వాయి సర్పంచ్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, పాక సాంబయ్య, లచ్చు పటేల్, పీరీల వెంకన్న, పులి సంపత్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి, పొలబోయిన సృజన, పాకా రాజేందర్, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎండీ ముజాఫర్ హుస్సేన్, ఎల్పీ నర్సయ్య, మొరే భిక్షపతి, బాగే నర్సింహులు, బెజ్జూరి శ్రీనివాస్, కోళ్ళ వెంకన్న, రంగాపురం, నర్సాపురం, కాల్వపల్లి, లింగాల గ్రామాల సర్పంచ్‌లు, నార్లాపురం నుండి మేడారం వరకు అన్ని వర్గాల ప్రజలు సీతక్కకు స్వాగతం పలికారు.

**-సీతక్కను సన్మానించిన జిల్లా అధికారులు**

రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి బాధ్యతలు చేపట్టిన సీతక్క తొలిసారిగా మేడారం వచ్చినందున గద్దెల సమీపంలో జిల్లా అధికారులు సీతక్కను శాలువాతో సన్మానించారు. జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఐడిడిఏ పీవో అంకిత్, డీఎస్పీ రవీందర్, ఏటూరునాగారం డీఎస్పీ సంకీర్త్, ములుగు ఓఎస్డీ అశోక్‌కుమార్ పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. జిల్లా పరిపాలన మీ వంతుగా మిగిలిందని, మీ సహాయసహకారాలు ములుగు జిల్లా ప్రజలకు, ములుగు జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులకు దోహదపడతాయన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి పరిపాలన సక్రమంగా ఉండే విధంగా చూసేందుకు తమ సహకారం అవసరం అన్నారు.

# షష్టి జాతరలో కుంకుమేశ్వరుడు

**- బోనాలతో నేటి నుంచి జాతర ప్రారంభం**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాలలోని కుంకుమేశ్వర ఆలయంలో నేటి నుంచి షష్టి జాతర అతివైభవంగా జరగనున్నది. ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం షష్టిపూర్ణమిలో వారం రోజుల పాటు జరిగే ఈ జాతరకు చుట్టు పక్కల నూటయాబై గ్రామాల నుంచి వేలాది భక్తులు వస్తారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో వచ్చే షష్టిపూరమి వారంలో వారం రోజులపాటు ఈ ఆలయంలో జాతర జరుగుతంది. బోనాలతో ప్రారంభమయ్యే ఈ జాతరలో చివరి రోజున అగ్నిగుండాలలో నడుచుటతో ముగుస్తుంది. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా వారం రోజుల పాటు ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు వచ్చినప్పటికి ఆదాయం మాత్రం నామమాత్రమే. కుంకుమేశ్వర ఆలయంగా పిలువడే ఈ దేవాలయంలో శంకరుడు, పార్వతి, వినాయకుడు, శివలింగంతో పాటు అంజనేయస్వామి, నాగమయిల విగ్రహాలు కూడా ఉన్నాయి. ప్రతి రోజు నిత్యం పూజలతో వెలసిల్లే ఈ ఆలయంలో ప్రతి ఏటా షష్టి జాతరతో పాటు వినాయక ఉత్సావాలు జరుగుతున్నాయి.

**జాతర విశిష్టత..**

కాకతీయ రాజు కాలంలోనే ఈ దేవాలయం కట్టించినట్లు పూర్వీకులు చెబుతుంటారు. ఈ ఆలయం ఏర్పడడానికి కారణాలు పలు విధాలుగా చెబుతుంటారు. కాకతీయులు సామ్రాజ్యం ఏలుతున్న కాలంలో కొంత మంది భక్తులు(సన్యాసులు) పండరీపురం వెళ్తుండగా





వార్గ మధ్యంలో బట్టలు ఉతుకుతుండగా బట్టలు ఉతుకుతుండగా బట్టలు ఉతుకుతున్న బండ క్రింద నిధి దొరికినట్లు, అయితే ఆ నిధి తమ వెంట ఎందుకు అని ఆ భక్తులు వారి వెంట ఉన్న గంగాధర్ అనే చాకలి వ్యక్తికి ఇచ్చి, ఆ నిధితో పరకాలలో ఆలయం నిర్మించమని చెప్పిటనులన అంటుంటారు. అయతే ఆ వ్యక్తి అప్పుడు పరకాలలో ప్రముఖులైన కురికాల, పొట్టవల్లి వంశీయుల సహకారంతో ఆలయం కట్టించినట్లు చెబుతుంటారు. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం షష్టిపౌర్ణమి వారంలో వారం రోజుల పాటు షష్టి జాతర జరుగుతున్నట్లు పెద్దలు చెబుతుంటారు. ఈ జాతరలో చెప్పుకోతగ్గ మహిమ ఒకటి ఉంది. ప్రతి సంవత్సరం జాతర ప్రారంభమయ్యే మొదటి రోజున అంటే బోనాలకు ముందు రోజున ఆలయంలో గల శివలింగంపై పసుపుతో అర్చన చేస్తారని, నాలు వచ్చే ముందు ఆలయం తలుపులు తీసి చూస్తే అర్చనపై స్వామివారి పాదములు, కుంకుమతో అగుపడుతాయని అందువల్లనే ఈ గుడికి కుంకు మేశ్వర ఆలయంలోనే నామకరణం చేసినట్లు చెబుతుంటారు.

**జాతర కార్యక్రమాలు..**

పరకాలలోని కుంకుమేశ్వర ఆలయంలో ఈ సంవత్సరం షష్టిజాతర ఈ నెల 18వ తేది నుండి 24వ తేది వరకు జరుగుతుందని దేవస్థాన అర్చకులు కోమాల్లపల్లి నాగభూషణశర్మ తెలిపారు. 17న ఆనతి కట్టుట అష్టదిగ్బంధన, మహన్యాస రుద్రాభిషేకములు, అఖండ దీపారధన, 18వ తేదిన మధ్యాహ్నం మూడు గంటలకు భోనము బయలుదేరి సొంత సాయంత్రం 6 గంటలకు ఆలయం చేరి తర్వాత బండ్లు తిరుగుట(జాతర ప్రారంభం), 19వ తేదిన ఉదయం 8గంటల నుండి వీరభద్రేశ్వరస్వామి ప్రతిష్ట, నిత్యార్చనలు, రాత్రి 10గంటలకు అగ్ని ప్రతిష్ట ఇదేరాత్రి తెల్లవారుజామున 4:30 నిమిషములకు అగ్నిలో నడుచుట, 20న ఉదయం 9గంటలకు దక్షయజ్ఞము, కథాకాలక్షేపం ఆశీర్వచనం, 21వ తేదిన సాయంత్రం 6.30 నిమిషాల నుండి 22వ తేది ఉదయం 6.30 వరకు అఖండ భజన, 23వ తేదిన మహన్యత రుద్రాభిషేకం, అన్నపూజ, 24వ తేదిన సత్యనారాయణస్వామి వ్రతము జరుగుతుందని, ఈ వారం రోజులు నిత్యపూజ అర్చనలతో, శివనామ సంకీర్తనలతో పురాణ నృత్యగాన భజనతో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని నాగభూషణశర్మ తెలిపారు. ఈ జాతర సందర్భంగా భక్తులకు, విద్యుత్, నీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వైన్ షాపులు




**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపులు సిండి కెట్‌తో కుమ్ముక్కై నిబంధనాలకు వ్యతిరేకంగా ఉన్నాయి. గత ప్రభుత్వం నుండి ఊరికి దూరంగా లేదా రోడ్డుకు అనకుండా ఉండాలని నిభంధనాలు ఉన్నప్పటికి అదే విధంగా బ్రాందీ షాపులో పర్మిట్ రుములు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ కనీస సౌకర్యాలు లేనందున మద్యం ప్రియులు గొడవలకు దిగిన సంఘటనలు ఉన్నాయి. షాపు యజమానులు ఎంఆర్‌పి మార్జినల్ రిటైల్ ప్రైజ్‌తోనే కొత్త టెండర్లు అమ్మడం గమనార్హం. ఎంఆర్‌పి కంటే తక్కువ నెట్ ల్యాండింగ్ కాస్ట్‌తో అమ్మాలని ఎక్సైజ్ శాఖ, ప్రజలు తెలుపగా వారు చెప్పే మాటలు భేఖతర్ చేసినట్లు కనిపిస్తుంది. అదేవిధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చల విడిగా మద్యం అమ్ముతూ గ్రామాల్లోకి జీరో దందా అమ్ముటకు కంక్కనం కట్టినట్లు మద్యం ప్రియులు ఆరోపణ చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మడం వలన విద్యార్థులు, యువకులు మద్యానికి బానిస అవుతున్నారని వారి తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ కనిపిస్తున్న ఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులు మత్తు వీడి వైన్ షాపులపై దృష్టి సారించలాని ప్రజలు, రైతులు ఆరోపణ చేస్తున్నారు. లేని పంక్షములో పెద్ద మొత్తములో షాపులపై ధర్నా నిర్వహిస్తామని ప్రజలు తెలియజేస్తున్నారు.

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారిలో కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్, సూరారం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పొన్నంను కలిసిన యాదవ నాయకుడు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదరి రవి యాదవ్ మార్యదపూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాదులోని పొన్నం ప్రభాకర్ నివాసంలో ఆదరి రవి యాదవ్ మంత్రికి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించి బీసీ కులాల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు ములుగులో జన నీరాజనం

### మహ్మద్ గౌస్ పల్లె నుండి మేడారం వరకు జన సంద్రంగా మారిన ములుగు పట్టణం

ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మంత్రిగా బాధ్యతలు చేపట్టి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కకు ములుగు ప్రజలు గిరిజన నృత్యాలు, డప్పు చప్పుళ్లు, కోలాటంతో నీరాజనం పలికారు. మహ్మద్ గౌస్ పల్లె నుండి మేడారం వరకు అడుగడుగున ఆయా గ్రామాల్లో వేల సంఖ్యలో ప్రజలు హాజరై సీతక్కకు స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఆమె ఎమ్మెల్యేగా హైదరాబాద్ వెళ్లి మంత్రిగా తిరిగి ములుగు వచ్చారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ములుగు నియోజకవర్గం నుండి ప్రతిరోజు ఎంతో మంది కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, సెలవు రోజున జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు



హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లి బొకే అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మంత్రి హోదాలో సీతక్క ఆదివారం ములుగు కు వస్తున్న సందర్భంగా మహ్మద్ గౌస్ పల్లె నుండి మేడారం వరకు ములుగు, మల్లంపల్లి, గోవిందరావుపేట, పస్రా, తాడ్వాయి, మేడారం గ్రామాలలో కాంగ్రేస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటు కున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రిగా తొలిసారి ములుగు నియోజక వర్గానికి వస్తున్నందున అభిమానులు పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి, శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ములుగు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మల్లాడి రాంరెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ప్రశాంత్, శ్యాం సుందర్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, నాయకులు బానోతు భాస్కర్, సాద శంకర్, కొండ తిరుపతి, చంద్రాకర్ రెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల భవన పూర్తికి సహకరిస్తాం: ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విశ్రాంత ఉద్యోగుల భవన స్థల వివాదాన్ని పరిష్కరించి భవనం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ పెన్షనర్స్ డేను పురస్కరించుకొని పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగుల సమావేశం సభాధ్యక్షులు కోడెం ఈశ్వరమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ పెన్షనర్స్‌కు ఇచ్చిన భవనం పూర్తి అయ్యేలా చూస్తానని, ఏవిధమైన స్థలవివాదం వున్నా పరిష్కరిస్తానని, సరిపోయేంత స్థాయిలో కార్యాలయ స్థలం ఉండేలా చూస్తానని, మీకు ఇవ్వలసిన డీఏలు, వేతన మంజూరు బాకాయిలను వెంటనే చెల్లింపులు జరిపేలా చూస్తానని తెలియజేశారు. అన్ని వర్గాల విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ఫిబ్రవరి 24 వరకు పురస్కరించబడుతాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల లక్షామరెడ్డి, అసోసియేట్, అధ్యక్షులు



కుసుమ భద్రయ్య, కార్యదర్శి సౌద సత్యనాఆయణ, సంయుక్త కార్యదర్శి బొట్ల కేదారి, మండల కార్యవర్గము అసోసియేట్ అధ్యక్షులు పల్లె శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాక్షులు రామగోని సుధాకర్‌గౌడ్, మేరుగు లక్ష్మణబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.వీరస్వామి, వి.సక్కుబాయ్, ప్రచరణ కార్యదర్శి మాచర్ల మల్లుగౌడ్, జిల్లా కౌన్సిలర్లు గండి నర్సయ్యగౌడ్, వరంగంటి కుమారస్వామి, నేరెళ్ల సరోజన దార్ల సారయ్య పాల్గొన్నారు.

# మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్‌కు మంత్రిపదవి కేటాయించాలి

### -మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికి చోటు కల్పించాలి

మహబూబాబాద్, డిసెంబర్17,ప్రభాతవార్త







ఇటీవల రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌లో లంబాడ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె ముస్తాఫా, పద్మం ప్రవీణ్, సూరనేని రాములు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లంబాడిలు అధికంగా ఉన్నారని అందులో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో అధికసంఖ్యలో ఉండడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌కు మంత్రిపదవి కేటాయించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారన్నారు. గిరిజనులమీద కాంగ్రెస్ పార్టీకి అపార ప్రేమ ఉండడంతో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి హాయంలో రవీంద్ర నాయక్ గిరిజన మంత్రిగా ఉన్నప్పుడు ఇందిరాగాంధీచోరవతో లంబాడిలకు రిజర్వేషన్ కల్పించారని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుం దన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ విద్యావంతుడు, గతంలో వారి తండ్రి జెడ్పిటిసిగా, సతీమణి ఉమమురళినాయక్ మున్సిపల్ చైర్మన్‌గా సేవలు చేశారని వారిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవన్నారు. మురళినాయక్ వైద్యవృత్తిలో ఉంటూ అనేక మందికి వైద్యం అందించిన సేవాదృక్పథం కలిగిన నాయకుడని అతనికి మంత్రి పదవి ఇస్తే ఆ పదవికే వన్నె తెచ్చి కచ్చితంగా న్యాయం చేస్తారని అన్నారు. అదేవిధంగా రెండోదఫా మంత్రివర్గం కూర్పులో మహబూబాబాద్ ఎస్టి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే మురళినాయక్‌కు మంత్రిపదవి కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీపై నియోజకవర్గ ప్రజలకు అపార నమ్మకం ఏర్పడిందన్నారు.

## రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల సన్మానించిన నాయిని

ప్రభాతవార్త- సుబేదారి: కాజిపేట రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు సంక్షేమం సంఘం ఆహ్వానం మేరకు కాజిపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరు నాకు సహాయ సహకారాలు అందించి నా గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు నుంచు అశోక్, గుంటి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, రిటైర్డ్ ఉద్యోగు సంఘం అధనక్షులు సంగమయ్య, సెక్రటరి కేవి.రావు, కోశాధికారి కే. ఐలయ్య, ఎండి. జహంగీర్, కే.సమ్మయ్య పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కకు స్వాగతం పలికిన పద్మశాలి సంఘం

ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ మొదటి సారిగా మంత్రి హోదాలో ములుగుకు వచ్చిన సందర్భంగా గట్టమ్మ దేవాలయం వద్ద పద్మశాలి ములుగు జిల్లా సంఘం ఆమెకు పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దాసి పుష్ప జనార్ధన్, ఉపాధ్యక్షుడు తాళ్ల రాజీరు, కార్యదర్శి చిప్ప అశోక్, కోశాధికారి చంచు రమేష్, తాడ్వాయి మండల అధ్యక్షులు పల్నాటి సత్యం, కుల పెద్దలు ఏళ్ల మధుసూదన్, కొండి సదానందం, చిందం రాజమల్లు, వినయ్ కుమార్, ఇంజపురి శ్రీనివాస్, మోతె శ్రీనివాస్, కొండబత్తుల లక్ష్మణ్, గడదాసు సారయ్య, నామని శంకర్, బెజ్జరి వెంకన్న, కూచన రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తాటికొండ రాజు హరిత దంపతుల కుమార్తె ప్రణవిసాయి శివచారి గిర్నిబావి వందన గార్డెన్‌లో వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం హాజరై దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, నాయకులు నర్సింగరావు, రామారావు, పొగాకు వెంకటేశ్వర్లు, వేముల ఇంద్రదేవ్, రమణారెడ్డి, మాటేటి రవి, పొగాకు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ కంట్రీ పోటీలకు 40మంది హాజరు

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్ ) డిసెంబరు 17 ప్రబాతవార్త: అదివారం జిల్లాకేంద్రంలో జరిగిన క్రాస్ కంట్రీ పోటీలకు 40మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఇందులో ఉమెన్, మెనూ పాల్గొనగా 20 సంవత్సరాలు,18సంవత్సరాలు 16సంవత్సరాల బాలబాలికలు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన వారిని ఈనెల 23న జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకెళ్లు తామని జనరల్ సెక్రెటరీ బి నాగమణి తెలిపారు.ఈ జిల్లా మీట్‌లో పిఇటీలు అసోషియేషన్ సభ్యులు ఉన్నారు.

## యోగా శిబిరాన్ని వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఉచిత యోగా శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెన్నారావుపేట గ్రామానికి చెందిన యోగా గురువు ములుక ఐలయ్య తెలిపారు. శ్రీపరివార్ ఆధ్యాత్మిక సేవా సంస్థ స్థాపించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఉచిత యోగా సాధన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నర్సంపేట పట్టణంలో నేడు సాయంత్రం యోగా శిబిరం ప్రారంభ కార్య క్రమం ఉంటుంద న్నారు. పాల్గొనాల్సిన ఆసక్తి కలిగిన వ్యక్తులు పూర్తి సమాచారం కొరకు 9603233670 నెంబర్‌ను సంప్రదించా లన్నారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుడి కుటుంబానికి పలువురు చేయూత నందించారు. గ్రామానికి చెందిన గొట్టె సూరమ్మ ఇటీవలే పాము కాటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా మృతురాలి కుమారుడు రాజు చిన్ననాటి మిత్రులు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి స్నేహితున్ని పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.8700 అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కెంచ ప్రవీణ్, పులుచేరు రాజేందర్, అన్న భీరయ్య, వల్ల వేణు, రాసమల్ల సతీష్, వైనాల రాజు, ఎడ్ల రాజిరెడ్డి, నల్లతీగల శ్రీనివాస్, పులి రమేష్, అల్లాడి స్వామి తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి పథకం తెచ్చిన ఇక్కట్లు

**మొదటి పేజి తరువాయి :**

స్థానిక వరంగల్ ఆర్టీసి డిప్యూటి రీజినల్ మేనేజర్ శ్రీకేశరాజు బానుకిరణ్‌ని మహాలక్ష్మి పథకం అమలుకై ప్రభాతవార్త అడిగిన ప్రశ్నలకు సమాధాన మిస్తూ హన్మకొండ నుండి హైదరాబాద్‌కి ప్రతి రోజు 47 ట్రిప్పుల ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉండగా అధిక సంఖ్యలో మహిళలు బస్టాండ్‌కి రావడంతో మరొక 15 ట్రిప్పులు పెంచామని తెలిపారు. అయినా ఇంకా సరిపోక పోవడంతో ఈ రోజు మరొక మరొక పది ట్రిప్పులు పెంచామని అన్నారు. ప్రతి 15



నిమిషాలకు ఒక ఎక్స్‌ప్రెస్ బస్సును హన్మకొండ నుండి హైదరాబాద్‌కు వేస్తామని తెలిపారు. మహాలోఙ్మి పథకం లేనప్పుడు హైదరాబాద్‌కు 47 ట్రిప్పులు నడిచే ఎక్స్‌ప్రెస్ బస్సు ఇప్పుడు అదనంగా 25 ట్రిప్పులు పెంచి 72 ట్రిప్పులు నడిపిస్తున్నామన్నారు. అంతేకా వేములవాడ



కూడా అధిక సంఖ్యలో మహిళలు రావడంతో వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. హన్మకొండ బస్టాండ్‌లో ప్రతి రోజు రీజినల్ మేనేజర్ జే.శ్రీలతతో పాటు డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్, హన్మకొండ డిపో మేనేజర్, వరంగల్ 1 డిపో మేనేజర్, వరంగల్ 2 డిపో మేనేజర్లతో పాటు క్రింది స్థాయి అసిస్టెంట్లు డిపో మేనేజర్లతో పాటు క్రింది స్థాయి అసిస్టెంట్ డిపో మేనేజర్లు సూపర్వైజర్లు బస్టాండ్‌కు వచ్చే రద్దీని ఏమైనా ఈ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలన్న ఇప్పుడున్న బస్సులు సరి పోవడం లేదు. తక్షణమే ప్రభుత్వ డ్రైవర్, కండక్టర్ పోస్టులను రిక్రూ ట్మెంట్ చేసి కొత్త బస్సులను కొనుగోలు చేస్తే ఈ పథకం అమలు విజయవంతం చేయవచ్చునని ప్రయాణికులు ప్రజలు తెలుపుతున్నారు.

**ప్రతి చర్యలు తీసుకోవడం పాలకులు విఫలం....**

మహాలక్ష్మి పథకంతో స్త్రీ ప్రయాణికులకు ఎంతో లబ్ధి చేకూరుతున్నప్పటికి ఆ పథకం ప్రవేశపెట్టే ముందు దానికి అనుగునంగా అదనపు బస్సులతో పాటు సిబ్బంది నియామకం చేపట్టి మహాలక్ష్మి పథకానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రతి చర్య తీసుకోవాలని ఇదేమి లేకుండా ఉండటంతో ప్రయాణికులు తీవ్రమైన అవస్థలు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైన ప్రభుత్వం చర్యలను వేగవంతం చేయా లని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**చలో ఢిల్లీ మాదిగల లొల్లి కరపత్రాల ఆవిష్కరణ**

**ఎమ్మార్పీఎస్ (టిఎస్) జిల్లా అధ్యక్షులు చిన్నస్వామి**

ప్రభాత వార్త ప్రతినిధి వరంగల్

ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యంగా ఈనెల 21న చేపట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ (టిఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం కాశిబుగ్గ జంక్షన్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ (టిఎస్) నాయకులు, పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం చలో ఢిల్లీ.. మాదిగల లొల్లి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ (టిఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల చిన్నస్వామి మాదిగ మాట్లాడుతూ ఏబిసిడిల వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 28 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి అన్ని పార్టీల మద్దతు ఇచ్చాయన్నారు. బిజెపి 1997 నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిందని, 2014లో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బిజెపి హామీ ఇచ్చి మాదిగలను మోసం చేసిందన్నారు. గతనెలలో హైదరాబాద్‌లో జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని చెప్పడం మాదిగలను మరోసారి



మోసం చేయడమేన్నారు. గతంలో లోకురా కమిషన్, జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, ఉషా మెహరా కమిషన్‌లు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని స్పష్టమైన నివేదిక ఇచ్చాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వంగపల్లి శ్రీనివాస్ నాయకత్వంలోనే మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టిఎస్) నర్సంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, దళిత రత్న వడ్డూరి కుమారస్వామి మాదిగ, గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల దయాకర్ మాదిగ, నాయకులు జన్ను రాజేష్, నలిగంటి తిరుపతి, మేకల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతు చిత్తు

**- కనీస దర కల్పించని దళారులు - భారమైన పెట్టుబడులు**

**- ఆందోళనలో రైతులు**

పరకాల- ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా సాగుచేసిన పత్తి రైతులకు చివరికి కష్టాలే మిగులుతున్నాయి. దీంతో పత్తి రైతులు తాము పండించిన పంటకు కనీస మద్దతు దర లేకపోవడంతో బిత్తరపోతున్నారు. చేసేది లేక పండించిన పంటను దళారులకు అమ్ముకునే పరిస్థితులు నెలకొన్నాయి. పరకాల డివిజన్‌లో ఈ సారి పత్తి సాగు గణనీయంగా పెరిగింది. దీంతో లక్షల్లో పెట్టుడి పెట్టిన రైతులు మద్దతు ధర లేకపోవడంతో దిక్కులు చూస్తున్నారు. పరకాల డివిజనల్లోని పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూర్, శాయంపేట మండలాల్లో సుమారు 43వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. చిరుధాన్యాలు, ఇతర పంటలకు మద్దతు ధర లేదని పత్తి సాగుతోనైనా తమ కస్టాలు తీరుతాయని అనుకున్న రైతులకు ప్రస్తుతం కనీస మద్దతు ధర లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికి నాలుగు నుంచి ఆరు సార్లు పత్తికి పురుగులు మందులు పిచికారి నాలుగు నుంచి ఆరు సార్లు పత్తికి పురుగుల మందులు పిచికారి చేయడంతో పాటువాటికి అడుగు మందులు భారం సైతం అంతే మొత్తంలో పడింది. దీంతో ఎకరా పత్తి సాగుకు దాదాపుగా రూ. 35వేల నుంచి రూ. 45వేల వరకు ఖర్చు వచ్చిందని రైతులు అంటున్నారు. ఎకరా భూమిలో 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి వచ్చింది. రైతులు ఇందులో కలపులు, పత్తితీత వంటి వాటికే అధిక డబ్బులు వెచ్చించడంతో ఏమి చేయని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఇప్పటికే పత్తికి మద్దుతు ధర రూ. 6700 ప్రకటించగా దళారులు మాత్రం ఇదేమి పుట్టనట్టుగా రైతుల వద్ద రూ.6300 నుంచి రూ.6500 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తాము పండించిన పంటను మార్కెట్‌కు తరలించే స్తోమత లేకపోవడంతో పాటు దళారుల వద్ద తీసుకున్న పెట్టుబడికి వారికే అమ్ముకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.






## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలం రామక్రిష్టాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఎరుకల వినయ్ పార్థీవ దేహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.అలాగే నడికూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రావుల కిషన్ తండ్రి రావుల సమ్మయ్య ఇటీవల మరణించగా సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేలలా అండగా ఉంటానని తెలిపారు.ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిదులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిలాపలకం మొదటి వార్షికోత్సవం


నడికూడ,ప్రభాతావార్త:



నడికూడ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో స్వరాజ్య పాదయాత్ర మొదటి వార్షికోత్సవం కార్యక్రమాన్ని మండల అద్యక్షుడు కోడెపాక ప్రతాప్ ఆద్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిదులుగా పరిరక్షణ కమిటి రాష్ట్ర కోఆర్డినేటర్ రత్నాకర్ మహారాజ్ హాజరయి ఈ సందర్బంగా వారు మట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహారాజ్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలు స్వరాజ్యాన్ని స్తాపించి తెలంగాణ రాష్ట్రాన్ని అణగారిన ప్రజలు పరిపాలించాలనే లక్ష్యంతో 2022 మార్చి 15న ప్రారంభమైన 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర 2022 డిసెంబర్ 17 వ తేదీనా నడికూడ మండల కేంద్రానికి చేరుకున్న సందర్బంగా స్వరాజ్య పాదయాత్రకి చిహ్నంగా శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగింది.శిలాపలకం నేటికి సంవత్సరం పూర్తయిన సందర్బంగా పాదయాత్రను గుర్తు చేస్తూ మండల కేంద్రంలో శిలాఫలకం మొదటి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సామాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పర్వతగిరి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని ఏనుగల్ గ్రామంలో 1999-2000 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి విద్యా ర్థులు చేసిన అల్లర్లు, మధురస్మృతులను గుర్తు చేసు కొని ఆనం దించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సమ్మయ్య, ఉపాధ్యాయులు రాములు, మనోహర్, రాములను సన్మానించారు. ఒక దగ్గర చదువుకొని వివిధ ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో నియమితులైన మా విద్యార్థులు మరింత ఉన్నతమైన భవిష్యత్‌ను అందిపుచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు.

జనగామ వార్త



# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేస్తుంది



*రఘునాథపల్లి, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేశారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లోన సోమాజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి, టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిరకు గతంలో కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి వారికి మంచి పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎంపీసీట్లు కూడా గెలిచినట్లయితే కాంగ్రెస్ పాఈర్ట చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు పేదలకు అందించే దిశగా మనం పయనించాల్సి ఉంటుంది కాబట్టి వారిని గెలిపించడం మనకు ఎంతో అవసరం అని తెలియచేశారు. అలాగే గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు దళితబంధు, బీసీబంధు డబుల్ బెడ్‌రూంల ఇండ్లపేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన విషయం కమిషన్ 30శాతం తమ దగ్గర ఉన్నదని వారు తీసుకున్న డబ్బులు ఒక నెలలోపు వారికి ఎవరి దగనగర తీసుకున్నారో చెల్లించాల్సిందిగా కోరడం జరుగుతుందని లేనియెడల ఆయా నాయకుల జాబితా మరీ పెట్టి వారి ఇంటిముందు బాదితుల తోటి దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, గాదె మహేంద ర్‌రెడ్డి, తోటకూరి రమేష్, కావటి భాస్కర్, పెర్నె రవి, నీలం యువరాజు, గొల్లారి పృథ్వీరాజ్, జానీ, పురుషోత్తం, సిదేశ్, రవి, మహేష్, శ్రీను, రాజు, హరీష్,యేల గౌడ్, ఈశ్వరయ్య, ఎలియా, శ్రీను, కిషన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిష్ణు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుచుకున్న ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో మూడవ వార్షికోత్సవంలో భాగంగా జరిగినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈసందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం చేసుకున్నారు. బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, గ్రామసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషా మనోజ్‌రెడ్డి, మండల ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్, గ్రామశాఖ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఏదునూరి రవీందర్, లోడం రవీందర్, బత్తుల రాజన్‌బాబు, పోలపెల్లి శ్రీనివాస్, నరేంద్రుల జగ్గయ్య, పొగాకుల విష్ణువర్ధన్, పిట్టల కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు, కొయ్యడ శ్రీనివాస్, సాంబరాజు, రంగు రమేష్, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తండ్రిని కొట్టిచంపిన కొడుకు

*పాలకుర్తి, డిసెంబరు 17 ప్రభాతవార్త :*



కన్న కొడుకో తండ్రిని కొట్టి చంపిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం సిరిసన్న గూడెం గ్రామ ంలో ఆదివా రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూమి తగాదాలలో తండ్రి గాయాల వెంకటయ్య(70)ను కొడుకు గాయాల నరసింహ కర్రతో కొట్టి చంపినట్లు తెలిపారు. కాగా, ఈసంఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పాలకుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్ర

*బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

మండలంలోని కొడ్వటూరు గ్రామపంచాయతీలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ్ సతీష్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ఝాన్సీ, ఏఈవో అజయ్, ఎఎన్ఎం సునంద, పంచాయతీ కార్యదర్శి, వీఓఏ వాణి, శోభ, ఆశా , అనిత, అనూష, వార్డుసభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో అయోధ్య అక్షింతల ఊరేగింపు

*బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

అయోధ్య రామమందిరం నుంచి గ్రామాలకు వచ్చిన పసుపు, కుంకుమ అక్షింతలను మండలంలోని బండనాగారంగ్రామంలో ఆదివారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేశారు. ఈసందర్భంగా ఆలయ పూజారి జంగిలి అంజనేయులు మాట్లాడుతూ అయోధ్యలో నిర్మిస్తున్న నూతన రామమందిరంనకు గ్రామాల నుంచి పలువురు దాతలు చందాలను పంపించారని తెలిపారు. ఈసందర్భంగా వారికోసం అయోధ్యనుంచి ఈ పసుపు, కుంకుమ అక్షింతలను జనగామ జిల్లాకు పంపించగా వాటిని అక్కడినుంచి అత్యంత భక్తిశ్రద్ధతో గ్రామానికి తీసుకవచ్చామన్నారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఉంచి త్ర్యేకపూజలను నిర్వహించి హరేరామ హరేక్రిష్ణ అనే నామ నగర సంకీర్తనతో గ్రామంలో వాడవాడలా తిప్పామని తెలిపారు. గ్రామ మహిళలు మంగళహారతులతో బిందెలలో నీళ్లు తెచ్చిపోసి కొబ్బరికాయలు కొట్టారని తెలిపారు. అక్షింతలను ఊరేగింపుగా తీసుకవెళ్లి శ్రీరామలింగేశ్వరాలయంలో భద్రపర్చామన్నారు. దాతలకు తరువాత పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు కొల్ల నర్సిరెడ్డి, ఇజ్జగిరి రాములు, కిష్టయ్య, నారాయణ, బాలమల్లు, సవాదు మల్లారెడ్డి, పల్లపు రామకృష్ణ, పెసరు ధర్మయ్య పలువురు పాల్గొన్నారు.



## ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త*



ప్రభాస్ ఫ్యాన్ ్స యువసేన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రలో ఎన్నుకున్నారు.డివిజన్ అధ్యక్షులుగా పందుల యాకన్న,ఉపాధ్యక్షులుగా గద్దల సతీష్,మంగళపల్లి సదిన్,ప్రధాన కార్యదర్శిగా వల్లపు రవి,కోశాధికారిగా వేల్పుల క్రాంతి,సలహాదారులుగా శంకర బోయిన కార్తిక్,తొర్రూరు మండల అధ్యక్షులుగా గద్దల శివ,ఉపాధ్యక్షులుగా బొమ్మగాని మనోజ్,పొద్దిల మధు,కోశాధికారిగా ఈనెపల్లి సందీప్,ప్రధాన కార్యదర్శిగా మంగళపల్లి సాగర్,సలహాదారులుగా అల్లి సాగర్,దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ధర్మారపు మహేందర్,నెల్లికుదురు మండల అధ్యక్షులుగా ఇల్లందుల మధు,వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు,వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు,వెలికట్ట డ్రామ అధ్యక్షులుగా జాటోతు తరుణ్,సన్నూర్ అధ్యక్షులుగా ఎస్కె అజీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పందుల యాకన్న మాట్లాడుతూ ప్రభాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.సందేశాత్మక చిత్రాలు తీయడంలో ప్రభాస్‌కు సాటి ఎవరు లేరన్నారు.సమాజానికి వినోదాన్ని అందిస్తున్న సినిమా రంగాన్ని ఆదరించాలని కోరారు.

# బీజేపీ గెలుపునకు కృషిచేసిన కార్యకర్తలు, ప్రజలకు ధన్యవాదాలు

*బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆదివారం మండలశాఖ అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బేజాడి బీరప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ పార్టీ మీద నమ్మకంతో పదహారు శాతం ఓటుబ్యాంక్, ఎనిమిది సీట్లతో ఆదరించిన ప్రజలకు జనగామ నియోజకవర్గంలో బీజేపీ పట్ట విశ్వాసంతో ఓట్లువేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్‌పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీ హామీలతోపాటు 412హామీలను అమలు చేయాలని, వాటికి చట్టబద్దత కల్పించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. స్థానికంగా శాసనసభ్యుడిగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని, గత వేసవికాలంలో పంటనష్టపోయిన రైతులందరికి పంటనష్టపరిహారం ఇప్పించాలని లేనియెడల బీజేపీ కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో కొట్లాడాల్సి ఉంటుందన్నారు. దేశంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ 400పైచిలుకు సీట్లతో మూడోసారి హ్యాట్రిక్ కొట్టబోతుం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గణనీయంగా ఎంపీ సీట్లను గెలువ బోతుందని, భువనగిరి పార్లమెంట్‌పై కూడా కాషాయపు ఎండా ఎగురవేస్తాం అన్నారు. అయోధ్యలో భవ్యరామ మం దిర ప్రారంభోత్సవానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని, రామమందిర ట్రస్టు ఇచ్చినటువంటి నియమాల ప్రకారం దీపారాధన నిత్యారాధన చేయాల్సినటువంటి బాధ్యత ప్రతీ హిందూ పై ఉందన్నారు. కార్యక్రమంలో దొంతుల చంద్రమౌళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఆటో కార్మికుల ఆందోళన




**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంలో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని వారి కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ రోడ్డు కూడలిలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని మహాలక్ష్మి పథకానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదు కానీ అదే సమయంలో ఆటోల మీదనే జీవనాధారం కొనసాగిస్తున్న డ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి ఆటో కార్మికునికి నెలకు 15000 భృతి ఇవ్వాలని, ఆటో కార్మికుల పిల్లలకు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోకపోతే రాభోయే రోజుల్లో మరింత ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి గణేష్, పిండం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పెండ్యాల నర్సయ్య, అంజేపెల్లి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పూజారి బాబు, శుభోదను సత్యం, వెంకన్న, నియోజకవర్గంలోని 20 అడ్డాల అధ్యక్షులు కర్ణాకర్, సాయి, సుధాకర్, రమేష్, శ్రీకాంత్, శ్రావణ్, యాకయ్య, శ్రీను, ఏకాంబ్రం రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన అర్ధగణాంకశాఖ సంచాలకులు



**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో వానాకాలం సీజన్లో పంట కోత ప్రయోగంను రాష్ట్ర అర్ధగణాంక శాఖ సంచాలకులు జీ.దయానందం పరిశీలించారు. గ్రామానికి చెందిన వులేరావు రాజయ్య పొలంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఈ ప్రయోగంలో భాగంగా ఎకరానికి 24 కింటాళ్ల దిగుబడి వచ్చినది. పంటల దిగుబడి, వినియోగం, పంట పండించుటకు అయిన ఖర్చుల వివరములు సేకరించారు. ఇట్టి కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీ వెంకటరమణ, అర్ధగణాంక శాఖ హైదరాబాద్, ముఖ్య ప్రణాళిక అధికారి జీ.జీవరత్నం, ఉప గణాంక అధికారులు సీ.ప్రభాకర్, ఎం.వెంకట్రావు, మండల ప్రణాళిక గణాంక అధికారి పి.లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి, కే.నవీన్ రైతులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు



**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
స్థానిక పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 23వ మండల పూజా మహోత్సవాలు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 32వ మహా అన్నదానంలో దాతలుగా బస్వరాజు మౌనిక, తాబేటి రవి అశ్విని, బకర సంపత్ రాధిక, తోట సాంబయ్య వనజలు ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారప చంద్రశేఖర్గుప్తా, దొడ్డ రవీందర్గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకరప్రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లోఝ్మనారాయణ, శింగిరి కొండ వేణుగోపాల్, దొడ్డ వేణుగుప్త, మల్యాల రాజు, ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు అర్చకులు, గుమస్తాలు వంటశాల బృందం పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నష్టపోతున్నామంటూ ఆటో కార్మికుల ధర్నా



**చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తాము నష్టపోతున్నామంటూ మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆటో కార్మికులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం ద్వారా ప్రయాణికులు ఆటోల వైపు రావడం లేదంటున్నారు. ఇందుకు నిరసనగా ఆటో డ్రైవర్లు ర్యాలీ కొనసాగించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకోసమే నప్పటికి తమ కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమాన్ని మరిచిపోకూడదన్నారు. సంఘం అధ్యక్షుడు గుగులోతు బిక్షపతి, ఉపాధ్యక్షుడు వైనాల రాజేష్, కోశాధికారి కందిక శేఖర్, కార్యదర్శి జంగిలి సదయ్య, బండారి సత్యం, వంగపల్ల రాజు, దుండి రంజిత్, గాండ్ల రాజేందర్, సింగిరెడ్డి అనిల్, సంపత్, బిక్షపతి, ఉపేందర్ తదితరుల పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



**నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన ఆజ్మీర మల్లిక మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించడంతో పాటు శవయాత్రలో పాల్గొన్నారు. బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పాషా తల్లి మృతిచెందగా ఆ కుటుంబాన్ని సైతం ఎమ్మెల్యే దొంతి పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్గౌడ్, ఎన్ఎస్‌యూఐ డివిజన్ అధ్యక్షుడు బేతి భరత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, మేడపల్లి ఎంపిటిసి మాలోతు అంజలి మోహన్, నాయకులు రగుపతి, సంతోష్, సంపత్‌రావు, రాజు, రాజేశ్వర్‌రావు, కృష్ణ, సర్వేశం, భద్రయ్య, రమేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన నాడెం శాంతికుమార్



**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా సెక్రటరీ చాంబర్‌లో కొలువు దీరిన మంత్రి కొండా సురేఖను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



**నెక్కొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
నెక్కొండ మండలంలోని గొట్లకొండ బడితండకి చెందిన నూతన దంపతులు గుగులోతు వెంకన్న- చందనలను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, అమీనాబాద్ సర్పంచ్ సిద్దన రమేష్, గజ్జి రాజు, గొట్లకొండ గ్రామ నాయకులు, కార్యకర్తలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.




## క్యాంపు కార్యాలయంను ప్రారంభించిన ఎంఎల్ఎ

భూపాలపల్లి, డిసెంబర్17, (ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో ఆదివారం క్యాంపు కార్యాలయంను ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం కోసం కార్యాలయంను ప్రారంభించటం జరిగింది. అనంతరం క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా అయ్యప్పస్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ప్రభుత్వ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా కొంత మంది పెన్షనర్లకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వచ్చే నెల నుండి ప్రతి బుధవారం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

చిట్యాల, డిసెంబర్17, (ప్రభాతవార్త



మండలంలోని నవాబ్‌పేట గ్రామానికి చెందిన అమనగంటి సుభద్ర, కలికోట రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆయా కుటుంబాలను జడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించారు. ఆయన వెంట పీఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటీసీ పర్లపల్లి ఓదెలు, నాయకులు బొమ్మ శంకర్, నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవం జయప్రదం చేయాలి

చిట్యాల, డిసెంబర్17, (ప్రభాతవార్త

మండలంలోని నైన్‌పాక గ్రామంలోని నాపాక ఆలయంలో ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించే శ్రీలక్ష్మినారాయణస్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంను జయప్రదం చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కోరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోస్టర్‌ను విడుదల చేశారు. రెండు రోజుల పాటు జరిగే కళ్యాణ మహోత్సవ కార్యక్రమంను భక్తులు అత్యంత కన్నుల పండువగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యాదడ్ల రాజయ్య, ప్రధాన అర్చకులు పెండ్యాల ప్రభాకరాచార్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మదువంశీకృష్ణ, నాయకులు నక్క భాస్కర్, అప్పం కిషన్, మాజీ జడ్పీటీసీ కాట్రేవుల సాయిలు, తోట్ల సాయిలు, కంచర్ల రాములు, ఐలయ్య, శివకుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తాం

**ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం**

**బిఎంఎస్‌ను గెలిపించాలి**

**బిఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్**

భూపాలపల్లి, డిసెంబర్17, (ప్రభాతవార్త




కార్మికుల హక్కుల కోసం పనిచేస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చటం కోసం కట్టుబడి పనిచేస్తామని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మ మాట్లాడారు. ఉత్తర తెలంగాణ జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణిని ఇప్పటి వరకు కొనసాగిన గుర్తింపు సంఘం నాయకులు, అధికార పార్టీ నాయకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించటం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో 26 వేల కోట్ల బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు నూతన బొగ్గు బ్లాకులను వేలంలో పాల్గొనకుండా గనుల కేటాయింపు చేయకుండా చేతిలో ఉన్నటువంటి బొగ్గు బ్లాకులు కరిగిపోతున్నాయని అన్నారు. కొత్త గనులు రానందున సింగరేణి కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయిందని, దేశ వ్యాప్తంగా చట్టబద్ధమైనటువంటి బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూలంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, సింగరేణికి సంబంధించిన నిధుల కేటాయింపు, నిధుల దారిమళ్లింపు విషయంలో విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు ఏటా తెలంగాణ ప్రభుత్వంకు ఐదు వేల కోట్లు చెల్లించటం జరుగుతుందని, గుర్తింపు సంఘంగా గెలిపిస్తే సింగరేణి కార్మికులు చెల్లిస్తున్న ఆదాయపు పన్నును రాష్ట్ర ప్రభుత్వం రియంబర్స్‌మెంట్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయించటంతో పాటు సొంతింటి పథకంను అమలు చేయాలని గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల కోసం 11వ వేతన ఒప్పందంను మెరుగుగా సాధించటం జరిగిందని, కనీస వేతనం పెంపుతో పాటు అలవెన్స్‌లను కార్మికుల కోసం సాధించామన్నారు. వేతనాల పెంపు కోసం పోరాటం చేసిన బిఎంఎస్‌ను వచ్చే సింగరేణి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సింగరేణిలోని టీబీజీకేఎస్, ఐఎన్‌టి యుసిలకు దేశ వ్యాప్తంగా ఎటువంటి గుర్తింపు లేదని కోలిండియా పరిధిలో జరిగే ఎటువంటి సమావేశాలకు అర్హత లేదని స్పష్టం చేశారు. ఆ రెండు సంఘాలు కార్మికులను ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. రానున్న 12 వేతన ఒప్పందం విషయంలో కార్మికులకు మంచి వేతనాలను సాధించటం కోసం బిఎంఎస్ పోరాటం సాగిస్తుందని వెల్లడించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పోవాలంటే బిఎంఎస్‌ను కార్మికులకు ఆదరించాలని కోరారు. ఇప్పటికే సింగరేణి కార్మికులకు సంబందించిన ఆదాయపు పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న మోడి ప్రభుత్వం ఆదాయపు పన్ను విషయంలో త్వరలో ప్రకటన చేస్తుందని అన్నారు. తెలంగాణలోని సింగరేణి కార్మికుల విషయంలో బిఎంఎస్ పోరాట కార్యక్రమాలను చేపట్టి లాభాల వాటా, పెన్షన్, తదితర విషయాలపై ఆందోళన కార్యక్రమాలను చేపట్టిందని వెల్లడించారు. సింగరేణిలో అమ్మెల్‌ను తిరిగి కొనసాగించటం కోసం చర్యలు తీసుకుంటామని, సింగరేణిలో అవినీతి పాలనకు అంతం చేయాలంటే బిఎంఎస్‌కు గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచీ కమిటీ నాయకులు వి సుజేందర్, లక్ష్మణ్, ఈదుల శ్రీనివాస్, పి మల్లేష్, రేణుకుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, కదారి శంకర్, ఈర్ల సదానందం, రాసకట్ల నర్సింగరావు, కార్తీక్, ఎండి యూసుఫ్, రాజు, నారాయణ, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు రగ్గుల పంపిణీ

టేకుమట్ల, డిసెంబర్ 17, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తుల రమేష్ తన తండ్రి నరసింహారావు జ్ఞాపకార్ధంగా టేకుమట్ల మండల కేంద్రంలో పాటు మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో ఆదివారం 15 మంది వృద్దులకు రగ్గులను (బ్లాంకెట్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో చలి తీవ్రతకు వృద్దులు పడుతున్న బాధను చూసి చలించిపోయానని, సంపాదించిన కొంతలో నిరుపేదలకు సాయం చేయాలనే దృక్పథంతో వృద్దులకు రగ్గులను (బ్లాంకెట్స్) పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద ప్రజలకు సాయం చేయడంతో ఆత్మసంతృప్తి కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా నా వంతు సహాయాన్ని కడుపేద ప్రజలకు అందిస్తాను హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ సూర్య, హోంగార్డులు మొగిలి, గంగరాజు సత్యసాయి సేవా సమితి సభ్యులు యాదగిరి, ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

**...క్షయవాధి నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి**

చందూరు,17డిసెంబర్,(ప్రభాతవార్త:



చలికాలంలో చల్లనివాతావరణంతోపాటు జబ్బులు పొంచి ఉంటాని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా క్షయవాధి నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. ముఖ్యంగా వృద్దులు, చిన్నారులు,గర్బిణీలు, బాలింతలు చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, దీంతో శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చలికాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని,ముఖ్యంగా చిన్నారులు, వృద్దులు , అస్తమా రోగులు చల్లగాలిలో మంచుపట్టిన సమయంలో బయటకు తిరగవద్దని, అంతేకాకుండా ఏసి,కూలర్ వాడవద్దని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని, జ్వరం ,ఫ్లూ వంటివి వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా సమీపంలోని వైద్యులను సంప్రదించాలని ,వారి సూచనలను పాటించాలని కోరారు. చలికాలంలో కాచి చల్లార్చిన నీరు, వేడి ఆహారం తీసుకోవాలని , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, బిపి, షుగర్, స్థూలకాయం,పక్షవాతం తదితర జబ్బులు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితులకు తగట్టుగా తగిన జాగ్రత్తలు తీసు కుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

## శనిగపురంలో సెమి క్రిస్మస్ వేడుకలు



**మహబూబాబాద్, డిసెంబర్17, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని శనిగపురంలో ఆదివారం బంజార సెమి క్రీస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం గురువులు డాక్టర్ ఉడుముల బాల మాట్లాడుతూ క్రీస్తు జననం సందర్భంగా చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించామన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా విద్య, వైద్యంపై అనేక కార్యక్రమాలు చేశామన్నారు. వికలాంగులకు 50మందికి ట్రైసైకిల్స్ అందజేయడం జరిగిందన్నారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. అనంతరం పిల్లలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ విచారణ చెందిన గురువులు ఫాదర్ పాల్‌రాజ్, ఫాదర్ పీటర్, ఫాదర్ సైమన్, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ కిరణ్, ఫాదర్ లుల్లు, ఫాదర్ కిషోర్, మానుకోట, ఈదులపూసపల్లి, నెల్లికుదురు, బలపాల, కేసముద్రం సంగతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ షర్మిల జయంతి వేడుకలు



**మహబూబాబాద్, డిసెంబర్17, ప్రభాతవార్త**

వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిల జయంతి వేడుకలను ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు పార్టీ జిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ గుగులోతు రాములునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని శనిగపురంలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మల్లయ్య, బోడ సురేష్, అనిల్, కంసలి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్

**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:**

ఇటివల కాంగ్రేస్‌పార్టి నాయకుల బిఆర్ఎస్‌పార్టి మండల నాయకుడు మాళోత్ రమేష్‌పై దాఢి చేయగా గాయపడిన విషయాన్ని తెలుసుకొని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా కాంగ్రేస్ నాయకులు అకారణంగా దాడి చేయడానికి గల కారణాలు రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడోద్దని అందరికి ఎల్లప్పుడు అండగా నాతో పాటు పార్టి నిలుస్తుందన్నారు. దాఢికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌శాఖను కోరినారు. ఈకార్యక్రమంలో పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, బయ్యారం మండల అద్యక్షులు తాత గణేష్, ఎంపిటిసి1 శీలంశెట్టి రమేష్, వేటవేంకటేశ్వర స్వామి ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, మండల నాయకులు గాజుల గణేష్, భూక్యవినోద్, శివాజీ, జాంబ,నాయక్, పడిత్య, లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్, తాళ్ళూరి రవీందర్, చంటి, దేవేందర్, నాగేశ్వరావు, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, మాళోత్ బన్సిలాల్, తదితరులున్నారు.



## జయ్యారానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



**మహబూబాబాద్/చిన్నగూడూరు, డిసెంబర్17, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన విద్యార్థులు, యువకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక పాఠశాల ఏదురుగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ బస్సు జయ్యారం గ్రామానికి రోజుకు 6ట్రిప్పులు వచ్చేదని గత కొన్ని రోజుల నుండి బస్సు సర్వీస్‌ను నిలిపివేశారని దీంతో విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాలంటే సమీపంలోని కందికోండ ఎక్స్‌రోడ్డు వరకు వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 5,6 కిలోమీటర్ల మేర నడువాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చోరవ తీసుకొని బస్సు సర్వీసును యదావిదిగా నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**మానుకోట డిపో మేనేజర్ వివరణ:**

కాగా గతంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి వయ్యా చిన్నగూడూరు మీదుగా జయ్యారం గ్రామానికి బస్సు సర్వీసు నడిచేదని అదేక్రమంలో రానురాను ప్రైవేట్ వాహనాలు అధికమైనందున ఈ రూట్‌లో నడిచే బస్సు సర్వీసులకు నష్టం వస్తున్నందున బస్సు సర్వీసును నిలిపివేశామన్నారు. డిపోలో సరిపడ బస్సులు లేవని ఒకవేళ కొత్తబస్సులు వస్తే పునరాలోచిస్తామన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎక్సిగ్రేషియా ప్రకటించాలి



**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:**

ఉన్నత చదువు చదివి ఉద్యోగం రావడంలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న భూక్య వినయ్ కుటుంబానికి 50లక్షలు ఎక్సిగ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని బహుజన సమాజ్‌పార్టి ఇల్లందు నియోజకవర్గ అద్యక్షులు అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధి ఎర్రమట్టి తండాలోని మృతుడి కుటుంబాన్ని పార్టి ఆద్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈసందర్బంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. నిరుపేద కుటుంబాలు తమపిల్లలు మంచి ఉద్యోగాలు పొందాలని భవిష్యత్‌ను ఆలోచించి కష్టపడి అప్పుసప్పో చేసి ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల కోసం కోచింగ్‌ల కోసం వేలరూపాయలు ఖర్చుపెడతున్నారన్నారు. పరీక్షలు సరిగా నిర్వహించక, భర్తి చేయడంలో ప్రభుత్వం విఫలంచెందడం వలన నిరుద్యోగులు మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే ప్రకటించి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలే జీవితానికి పరిష్కారం కాదని యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాబోవు కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాన్ని బిఎస్పి రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలో నిర్మించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చదువుక్ను ప్రతిఒక్క నిరుద్యోగికి ఉద్యోగకల్పనకు ఆయన ఎంతో కృషిచేస్తారని నిరాశచెందవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా చిప్పలపల్లి శ్రీనివాస్, వినోద్, నరేష్, రమేష్, తదితరులు ఆయన వెంటున్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజలు అధైర్యపడోద్దు

### ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా



**మరిపెడ, డిసెంబర్17, ప్రభాతవార్త**

శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైనంత మాత్రాన ప్రజలు అధైర్యపడొద్దని ఎల్లవేళలా అండగా ఉంటానని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వీరారం శివారు జర్పులతండాకు చెందిన కేరళ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జర్పుల కాలునాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే స్వగృహం అయిన చిన్నగూడూరు మండలం మంచతండలో రెడ్యానాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా రెడ్యా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు అధైర్యపడొద్దన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటముల సహాజమేనన్నారు. ఓడిన వారు ప్రజల మన్ననలను పొంది గెలుపు కోసం కృషిచేయాలన్నారు. తాను ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, హరి, పాప, వీరన్న, హరిదాస్, హరిదాన్ సింగ్లాల్, రమేష్, బాలు, మాలు, బద్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పభక్తుల సౌకర్యాల ఏర్పాట్లలో కేరళ ప్రభుత్వం విఫలం



**మహబూబాబాద్‌నెహ్రుసెంటర్, డిసెంబర్17, ప్రభాతవార్త**

అయ్యప్పస్వాములకు సౌకర్యాలు కల్పించడంలో కేరళప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు విమర్శించారు. ఆదివారం స్థానిక అయ్యప్ప ఆలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతియెటా కొన్ని లక్షల మంది అయ్యప్పస్వామి భక్తులు తెలంగాణ నుండి శబరిమలకు వెళ్తున్నారన్నారు. అయితే ప్రతియేటా పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అక్కడి కేరళ ప్రభుత్వం సదుపాయాలు కల్పించలేకపోయిందన్నారు. గతకొన్ని సంవత్సరాలుగా శబరిమలై ప్రాముఖ్యతను తుంగలో తొక్కి అసంబద్ధ నిర్ణయాలతో ప్రభుత్వం భక్తుల పట్ల నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుందన్నారు. గత కొన్నిరోజులుగా భక్తుల రద్దీని నియంత్రించడంలో అక్కడి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వెంటనే కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని కేరళ సర్కార్‌కు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. భవిష్యత్తులు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత కేరళ ప్రభుత్వంపై ఉందన్నారు.

## యంఆర్‌పిఎస్ రాష్ట్ర అదికార ప్రతినిదిగా ఎల్లయ్య

**మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) డిసెంబరు 17ప్రభాతవార్త:**



యంఆర్‌పిఎస్ దండోరా రాష్ట్ర అదికార ప్రతినిదిగా మహబూబాబాద్ కు చెందిన కొండ్రు ఎల్లయ్యను రాష్ట్ర అద్యక్షుడు నియమించాడు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అద్యక్షుడు పాపయ్యమాదిగ ప్రకటించారు. ఎల్లయ్యఇప్పటికే జిల్లాఅద్యక్షుడుగా కొనసాగుతున్నాడు. తాను చేస్తున్న అనేక సామాజిక కార్యక్రమాలు అట్లనే యంఆర్‌పిఎస్ బలోపేతం కోసం తాను చేస్తున్న విదానాలకు గుర్తింపుగా రాష్ట్ర అధ్యక్షుడు అదికార ప్రతినిదిగా నియమించినందుకు, నాకు ఈ పదవిరావడానికి సహాకరించిన నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

## పూజలో పాలన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



*తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త*

తొర్రూరు డివిజన్ కేంద్రంలో సోమ రాజశేఖర్ 18వ నారికేల శబరి యాత్ర సందర్భంగా ఆదివారం గురు స్వామి మాజేటి నరసింహ రావు, రేణిగుంట్ల శివశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గణపతి హోమం, కలశ పూజలు నిర్వహించారు. ఉదయం నుండి గణపతి హోమం, కలశ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా 18 పడిమెట్లతో ఏర్పాటు చేసిన పడిపైన అయ్యప్ప పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికిపాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమ రాజశేఖర్ రజిని దంపతులచే అయ్యప్ప వ్రత విధానం, పూజ విధానం పుస్తకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప కృపతో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని ఆ హరిహర పుత్రుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పూజలో ఇనుగుర్తి మధు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమం భక్తులను అయ్యప్పలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజ అనంతరం అయ్యప్పలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 26న మండల పూజోత్సవం



*తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త*

డివిజన్ కేంద్రంలోని కేవీబీ నగర్‌లో ఉన్న హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో ఈ నెల 26న మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పంబ ఆరట్టు కార్యక్రమానికి ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ ఝాన్సీ రెడ్డిలను పాల్గొనాలని ఆహ్వానించారు. ఆదివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని ఆలయ కమిటీ శాలువా బొకెలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారం ప్రసాద్ మాట్లాడుతూ పదునేట్టాంబాడి కూడిన హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు వద్ద పంబ ఆరాట్టు నిర్వహిస్తున్నామని, మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర పంబా ఆరట్టు స్వామివారికి అభిషేకములు అనంతరం దేవాలయం వద్ద స్వాములకు భక్తులకు మహా అన్నదానం, రాత్రి పడిపూజ కార్యక్రమం అల్పాహారం ఉంటుందని, నూతనంగా ఎన్నికైన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీలను కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంతాల సోమిరెడ్డి, వల్లపు మధు, ఇమ్మడి రాంబాబు, బిజ్జాల సంపత్, వనమాల సురేష్, బిజ్జాల శ్రీనివాస్, కొనతం పరమేష్, నూనె మోహన్ రావు, గుండు సతీష్, బట్టి కమల్, రేగురి వెంకన్న, పాండవుల ఏకాంబరం, ఆలయ పూజారి మధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి : ఎమ్మెల్యే

*తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణంలోని యతి రాజారావు పార్కులో బేస్బాల్ క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రభుత్వం తరపున కూడా క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. నేను కూడా స్కూల్‌లో ఉన్నప్పుడు రన్నింగ్ లో ఫస్ట్ ఉండేదాన్ని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ చదువులో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ జ్యోతి రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, క్రీడా కన్వీనర్ చెడుపల్లి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గజానంద్, భూసాని రాము, సోమేశ్వరరావు, పెద్దగాని సోమయ్య ,సోమన్న, మోహన్, కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులు

*ములకలపల్లి, డిఎంబర్ 17 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కమలాపురం పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు రాష్టస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి వారికి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. జనవరి 4,5,6 తేదీల్లో భద్రాచలంలో జరిగే రాష్టస్థాయి క్రీడల్లో వారు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్టస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీ ఎస్.వీరభద్రం, టీపీ-2ఏ నర్సింహులు అభినందించారు.

# విజయ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

*ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

పాల్వంచకు చెందిన విజయ కేర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ములకలపల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు పుల్లూరు ప్రణయ్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 150 మంది రోగులు హాజరై వివిధ వ్యాధులకు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ బీబినేని భద్రం, ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, వాసవీక్లబ్ అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్, ప్రముఖులు బండారి పోశం, పుల్లూరు వేణుగోపాల్, చందర్‌రావు, పద్దం నర్సింహారావు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త



# నూతన వధూవరులను ఆశీర్వదించాలి

*పెద్దవంగర,డిసెంబర్17,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో ఆదివారం స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి కూతురు వివాహానికి పెద్దవంగర మండల విలేఖరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుల్లపల్లి సదానందం, పానుగోతు బాలాజీ, కుమ్మరి రామ్మూర్తి, రాయారపు రాజు, సుదగాని యాకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త*



ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా పందుల యాకన్న, ఉపాధ్యక్షులుగా గద్దల సతీష్, మంగళపల్లి సదిన్, ప్రధాన కార్యదర్శిగా వల్లపు రవి, కోశాధికారిగా వేల్పుల క్రాంతి, సలహాదారులుగా శంకర బోయిన కార్తిక్, తొర్రూరు మండల అధ్యక్షులుగా గద్దల శివ, ఉపాధ్యక్షులుగా బొమ్మగాని మనోజ్, పొద్దిల మధు, కోశాధికారిగా ఈనెపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శిగా మంగళపల్లి సాగర్, సలహాదారులుగా అల్లి సాగర్, దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ధర్మారపు మహేందర్, నెల్లికుదురు మండల అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట డ్రామ అధ్యక్షులుగా జాటోతు తరుణ్, సన్నూర్ అధ్యక్షులుగా ఎస్కె అజీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పందుల యాకన్న మాట్లాడుతూ ప్రభాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సందేశాత్మక చిత్రాలు తీయడంలో ప్రభాస్‌కు సాటి ఎవరు లేరన్నారు. సమాజానికి వినోదాన్ని అందిస్తున్న సినిమా రంగాన్ని ఆదరించాలని కోరారు.

# ఎమ్మెల్యే జారెను సత్కరించిన పంచాయతీ కార్మికులు

*ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :*



అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణను ములకలపల్లి మండల పంచాయతీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనేక సంవత్సరాలుగా వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దుచేయాలని, కనీస వేతనం రూ.19,500 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ రూ.10లక్షలు ఇవ్వాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రం జారెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, చిటికె రామకృష్ణ, అవులూరి రాంబాబు, గద్దల మహేష్, బానోత్ శంకర్, సాయిరత్న, సెనగాని శంకర్, ఉగ్గల దారయ్య, బైటి అశోక్‌నారాయణ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అయోధ్యపురం చెరువుకు అన్నపూర్ణ ఎత్తిపోతల నీరు

**యాసంగి పంటకు పాకాలవాగు జలాలు**





**గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

యాసంగి పంటల కోసం సాగునీటిని సిద్ధం చేసుకునేందుకు ఆ గ్రామ రైతులు తమ కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. తమ గ్రామ పెద్ద చెరువులో జల కళ తేవడంకోసం కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న ఎత్తిపోతల పథకాన్ని ఉపయోగంలోకి తెచ్చుకున్నారు. కోట్లాది రుపాయల ప్రభుత్వ ధనంతో పదేళ్ల క్రితం గూడూరు సమీపంలోని పాకాలవాగు వద్ద ఏర్పాటు చేసుకున్న ఎత్తిపోతల పథకాన్ని ప్రతియేటా యాసంగి సాగుకు వినియోగించుకున్నట్టుగానే ఈసారి కూడా పాకాలవాగు నీటిని తమ గ్రామ చెరువులోకి మళ్లింపు చేసే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. కేసముద్రం రోడ్డులో ఉన్న నెక్కొండ మార్కెట్ గిడ్డంగి సమీపంలో పాకాలవాగు ఒడ్డున పదేళ్ల క్రితం రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ నిధులతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఇందుకొరకు పవర్‌హౌజ్, మూడు కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం చేపట్టారు. దీని ద్వారా ప్రతి సంవత్సరం యాసంగి సాగు సమయంలో అయోధ్యాపురం గ్రామ చెరువులోకి వాగు నీటిని మళ్లిస్తారు. ఈ చెరువు పరిధిలోని ఆయకటుదారులందరితో కమిటీ ఏర్పాటు చేసి అన్నపూర్ణ ఎత్తిపోతల పథకం పేరుతో దీనిని నిర్వహిసు వస్తున్నారు. ఈ క్రమంలో ఈ యాసంగి సాగుకు కూడా అయోధ్యాపురం చెరువులోకి ఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించే ప్రక్రియ చేపట్టారు. ఇందుకొరకు వారం రోజుల నుండే కార్యాచరణ ప్రారంభించిన కమిటీ పవర్‌హౌజ్ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలిగించి, మోటార్లు పని చేసే విధంగా ఏర్పాట్లు చేసుకొని ఆదివారం ఎత్తిపోతలను ప్రారంభించారు. ఎత్తిపోతల నిర్వహణకు కమిటీ సభ్యులందరూ కలిసి ఒక్కరికే ఇటీవల భాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఎత్తిపోతల ద్వారా పెద్ద చెరువులోకి నీరు చేరడంతో రైతులు ఆనందంతో చెరువు వద్దకు చేరుకొని పసుపుకుంకుమలు చల్లి హర్షం వ్యక్తం చేసారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమంపై, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు ఆర్వి ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. పెన్షనర్స్‌డే సందర్భంగా గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన పెన్షనర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి అమలు, డిఎ బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి వాటి అమలు దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డుల ద్వారా విశ్రాంత ఉద్యోగులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు యూనిట్‌లోని పెన్షనర్లందరూ లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరీలో సకాలంలో అందించే విధంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం గూడూరు యూనిట్ పరిధిలోని సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉద్యోగుల ఆత్మశాంతి కొరకు సమావేశంలో మౌనం పాటించారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి టి రాములు, గూడూరు యూనిట్ అధ్యక్షుడు రావుల సత్యనారాయణతో పాటు చంద్రారెడ్డి, సాయిలు, జనార్ధన్, ఉప్పలయ్య, యాదగిరి, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో అన్నదానం



**గంగారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పుట్టినరోజు వేడుక సందర్భంగా అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ సామాజిక స్ఫూర్తిని చాటుకున్నారు. గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన పల్లె హిమ అనే బాలిక పుట్టినరోజును పురస్కరించుకొని ఇంటి వద్ద వేడుకల నిర్వహణ తర్వాత ఆమె కుటుంబ సభ్యులు నేరుగా అనాథాశ్రమానికి వెళ్లారు. మాతృభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శ్రమంలోని చిన్నారులు హిమకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు**



**ఐనవోలు, డిసెంబర్17,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ద్వారా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఆటోపై ఆధారపడి ఎంతోమ ంది డ్రైవర్లు తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆటో డ్రైవర్లకు కనీస రోజువారి కూలీ కూడా రాక పోగా ఆటో ఫైనాన్స్ ఉండడంతో వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు కనీస వేతనం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు.




## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కృష్ణ



**గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

గూడూరు మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన తంగళ్లపెల్లి కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా భానోతు హరి, ప్రధాన కార్యదర్శిగా దుర్గాల సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా అజీజ్, రవూఫ్, సహాయ కార్యదర్శిగా సాంబయ్య, కోషాధికారిగా నవీన్, కార్య వర్గ సభ్యులుగా సోమనర్సయ్య, పొన్నం నర్సయ్య, సాంబయ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన ఆటో యూనియన్ మండలంలోని ఆటో యజమానులు, డ్రైవర్లకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. మండల కమిటీ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి నాయకుల అభినందన

**కేసముద్రం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పట్టణంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజేశ్వర్, లక్ష్మీప్రసన్న దంపతుల నూతన గృహప్రవేశ వేడుక సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వారిని అభినందించారు. ఆదివారం రాజేశ్వర్ నూతన గృహంలో నిర్వహించిన ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు దామరకొండ నవీన్, చిలువేరు సమ్మిగౌడ్‌లు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు గెలుపు



**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:**

మండల పరిధి మర్రిగూడెం సమీపంలో గల శ్రీవేటవెంకటేశ్వర స్వామి మినిస్టేడియంలో గార్ల బయ్యారం పోలీస్‌లు, జర్నలిస్టులకు ఆదివారం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు గెలుపొంది ట్రోఫీ అందుకున్నారు. ఈసందర్భంగా గార్ల బయ్యారం సిఐ బాబురావు మాటాడుతు క్రీఢాపోటీలలో క్రీడాకారులకు గెలుపు ఓటమీలు సహజమేన్నారు. స్నేహపూర్వక వాతావరణం కలిగించడానికి గార్ల బయ్యారం పోలీస్‌లకు, జర్నలిస్టులకు క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, తొలుత గార్ల, బయ్యారం మండలాల జర్నలిస్టులకు మద్య జరిగిన మ్యాచ్‌లో 30పరుగుల తేడాతో గార్ల జర్నలిస్టుల జట్టు విజయం సాధించిందన్నారు. క్రీఢలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గార్ల, బయ్యారం ఎస్సైలు బాణోత్ వెంకన్న, ఉపేందర్, జర్నలిస్టు, పోలీస్ జట్టు సభ్యులు తాళ్ళూరి కొండల్‌రావు, మందుల వెంకటరమణ, తోడేటిరాము, సురేందర్, కృష్ణ, ఉపేందర్, శ్రీకాంత్, శాంతికుమార్, నరసింహరావు, శంకర్, జాన్‌ఖాన్, సోమయ్య, ప్రకాష్, శ్రీనివాసరావు, తరుణ్, శ్రీనివాస్, రమేష్, శ్యాం, మంగిలాల్, లిరుమలరావు, తదితరులున్నారు.

# ఎమ్మెల్యే నైనా, మంత్రి నైనా నేను మీ ఆడ బిడ్డనే

**మొదటి పేజీ తరువాయి :**

కాంగ్రేస్ పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి వచ్చి గాంధీ చౌక్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే నైనా, మంత్రి నైనా ములుగు నియోజకవర్గానికి అడ బిడ్డగా అందరి యొక్క ఆత్మీయ కుటుంబ సభ్యురాలుగా ఉంటానని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రేస్ అని ఆమె పేర్కొన్నారు. తల్లి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ పదేళ్ల తరువాత ఇందిరమ్మ రాజ్యం కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి ప్రజలకు కాంగ్రేస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తానని సీతక్క అన్నారు. తనపై ఎంతో అభిమానంతో భారీ మెజార్టీతో గెలిపించారని, మీ అందరి కష్ట సుఖాల్లో పాలుపంచుకొని మీకు సేవచేసి మీ రుణం తీర్చుకుంటానని మంత్రి సీతక్క తెలిపారు. గత 20 రాజకీయ జీవితాల్లో తాను ఎన్నడు ఖాళీ లేనని, నిత్యం ప్రజల అభివృద్ధి కోసం పరితపిస్తూ వారికి అందుబాటులో ఉంటూ సేవ చేశానని, ఇప్పుడు కూడా అదే విధంగా ప్రజలకు సేవలందించి నా ప్రజలు సుఖంగా ఉండేలా చూస్తానని సీతక్క పేర్కొన్నారు. తల్లులు సమ్మక్క సారలమ్మ, అల్లా, ఏసు క్రీస్తు, లక్ష్మీనర్సింహ స్వామి, సేవా లాల్, రుద్రేశ్వరుడి దీవెనల తోటి ప్రజలందరికి దగ్గర ఉండి మీ సమస్యలు



పరిష్కరిస్తానని అన్నారు. కేబినెట్ ఏర్పరుకొని ములుగుకు వచ్చే సరికి కాస్త ఆలస్యమైందని, నా మనస్సు ములుగు గడ్డపైనే ఉందని, మిమ్మల్నీ ఎప్పుడెప్పుడు కలుసుకుందామా అని ఉండేదని ఆమె తెలిపారు. ములుగు నియోజకవర్గం అభివృద్ధి జరుగలేదని, రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని ఇలాంటి నియోజకవర్గాలు చాలా ఉన్నాయని, కేవలం సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజక వర్గాలకే నిధులు వెచ్చించి అభివృద్ధి చేశారని ఆమె ఆవేదన చెందారు. ఒక్కసారి ఆదిలాబాద్ నుండి అచ్చంపేట వరకు చేస్తే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అర్థమవుతుందని ఆమె తెలిపారు. ఒక విజన్ ఉన్న నాయకుడుగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా గ్రామాలకు రోడ్లు లేవని, త్రాగునీరు సౌకర్యం లేదని ఆమ తెలిపారు. మేడారం జాతరకు గత పాలకులు చేసిన ఎస్టిమేషన్ కారణంగానే రూ. 75 కోట్లు నిధులు వచ్చాయని, అవసరమను కుంటే సిఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా నాయకులు రియాజ్ మీర్జా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రాకర్ రెడ్డి, ములుగు, వెంకటాపూర్ మండలాల అధ్యక్షులు ఎండీ . చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, బండి శ్రీనివాస్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్‌లు, డైరెక్టర్లు, కుల సంఘాలు, అనుబంధ సంఘాలు, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ 51వ డివిజన్‌లో ఆవోపా ఆర్యవైశ్య వధూవరుల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హన్మకొండ యూనిట్ ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని రిటైర్డ్ ఉద్యోగులు శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ సమస్యలను పెడచెవిన పెట్టిందని అన్నారు. అనంతరం తమ యొక్క డిమాండ్లను పరిష్కారానికి కృషి చేస్తానని సానుకులంలగా స్పందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్య పిఆర్‌సికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హన్మకొండ



యూనిట్ అధ్యక్షుడు ఎం.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్, రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, కార్యదర్శి ప్రభాకర్, సంజీవరెడ్డి, శంకరయ్య, డాక్టర్ వెంకట్‌రెడ్డి, సదానందచారి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖ

## శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు

*ప్రభాత వార్త ప్రతినిధి వరంగల్*

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కొండా సురేఖకు రెండోసారి కాంగ్రెస్ క్యాబినేట్‌లో చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆదివారం హైదారబాద్‌లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలోని నాలుగో అంతస్తులో ఉన్న (రూమ్‌నెంబర్ 410)



కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు ఇవి.శ్రీనివాసరావు, నాడం శాంతికుమార్, బొల్లం శివ, గుండం శ్రీనివాస్, బనిశెట్టి లోకేష్, రాజశేఖర్, రవివర్మ, అటవీ శాఖ ఉన్నతాధి కారులు, సిబ్బంది తది తరులు పాల్గొని మంత్రి కొండా సురే ఖకు పుష్ప గుచ్చా లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# అర్చక ఉద్యోగులు ఎవరూ అధైర్య పడవద్దు

*పాలకుర్తి, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని దేవాదాయశాఖలో పనిచేసే అర్చక ఉద్యోగులు ఎవరూ అధైర్య పడవద్దని, త్వరలో మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి అర్చక ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఏఐసీసీ జనరల్‌సెక్రటరీ ఎస్‌ఎ సంపత్‌కుమార్ ఆధ్వరనయంలో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో అర్చక ఉద్యోగ జేఏసీ సీఎంను కలిసి వేద ఆశీర్వచనం చేశారు. ఈసందర్భంగా అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డీవీఆర్.శర్మ, ప్రధాన కార్యదర్శి ఆనందశర్మ, ఉపాధ్యక్షులు తక్కర్సు సత్యం,



ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, డీడీఎన్ఎస్ ఉపాధ్యక్షుడు నరేందర్ రాష్ట్రంలో అర్చక ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకవెళ్లారు. ప్రతినెలా వేతనాలు అందించడంలో కూడా దేవాదాయ శాఖ నెలల తరబడి జాప్యం చేస్తుందన్నారు. దశాబ్దాల కాలంగా దేవాదాయ శాఖలో ఉద్యోగులకు బదిలీలు నిలిచాయన్నారు. అలాగే పధోన్నతులు లేకపోవడం, ఆలయాల ఆదాయాన్ని బట్టి అప్‌గ్రేడ్ చేయకపోవడంతో పలు ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. 2014తరువాత పనిచేసిన ఆలయ అర్చక ఉద్యోగులకుగ్రాంట్ ఇన్ ఏయిడ్ ద్వారా వేతనాలు అందచేయాలని విజ్ఞప్తిచేశారు. అర్చక ఉద్యోగుల సమస్యలు విన్న సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ ఆధ్వర్యంలో అర్చక ఉద్యోగ జేఏసీ నాయకులను పిలిపించి సమీక్ష ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

# మంత్రి కొండాసురేఖకు అభినందనలు తెలిపిన పలువురు

*జనగామ, డిసెంబరు 17 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ, అటవీశాఖ మంత్రిగా సచివాలయంలో ఫోర్త్‌బ్లాక్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం కొండా సురేఖ మురళీధర్‌రావు దంపతులు వారి చాంబర్‌లో పూజా కార్యక్రమాన్ని రాష్ట్ర జంగమ అర్చక సమాఖ్యవర్కింగ్ ప్రెసిడెంట్ బెలిగిని మఠం శివకుమార్ జరిపించి మహా ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్ర మంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గంగు ఉపేందర్‌శర్మ, అడిషనలన కమిషనర్ జ్యోతికురాకుల, ఎంఎండి కృష్ణవేణి, శ్రీనివాసరావు, రీజనల్ జాయింట్ కమిషనర్ మల్లెల రామకృష్ణరావు, డిప్యూటీ కమిషనర్ టి.శ్రీకాంత్‌రావు, కృష్ణప్రసాద్, వెంకటేశ్, వినోద్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ రాముల సునీత, శేషుభారతి, కృష్ణసులోచన, నవీన్‌చంద్రశేఖర్, అర్చక జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పరశరాం రవీంద్రచారి, దేవాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాందూరి కృష్ణమాచారి, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.బద్రినాయరాయణ చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రం చంద్రశేఖర్ శర్మ, గ్రేటర్ హైదరా బాద్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగపతి, రాష్ట్ర కార్యదర్శి టి.రత్నాకర్, వలివేటి వీరభద్ర శర్మ, తనుగుల అనిల్‌కుమార్, వివిధ జిల్లాల నుంచి దేవాలయాల ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్లు, సిబ్బంది మంత్రికి అభినందనలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో 41పర్యాయములు

# హన్‌మాన్ చాలీసా

*గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:*

జిల్లాలోనే చరిత్రప్రసిద్ధి గాంచిన మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భక్తభజన మండలీ, భక్తులు కలిసి 41పర్యాయములు హన్‌మాన్ చాలీసా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలను పురష్కరించుకొని ఆదివారం ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు ఆలయంలో అమ్మవారికి, స్వామివారికి వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు నిర్వహించి, పట్టువస్త్రాలు సమర్పించి పూలమాలలుతో ఘనంగా అలంకరించారు. ఈసందర్భంగా మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించి భక్తజన భజనమండలి పాండురంగారావు, తో కలిసి నిష్ఠగా 41పర్యాయములు హన్‌మాన్‌చాలీసా నిర్వ హించారు. ఈసందర్భంగా అర్చకులు లక్ష్మీనారాయణ చారీలు మాట్లాడుతు ఉదయం5గం.ల నుండియే ధనుర్మాసం ప్రారంభమైందని, 8,30గం.లకు హన్‌మాన్‌చాలీసా 41పర్యాయములు, మెదటి పాశుర విన్నపము, భక్తులకు తీర్థప్రసాదం వినియోగం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తజన భజనమండల పాండురంగారావు, భజనమండలి సభ్యులు, భక్తులు, తదితరులున్నారు.

